Regd No. N. 45 / M. 3813

వెల ఒక అణా

102 847

గోలకొండపత్రిక

జర్మనీ గ్రీసుపైకి వచ్చునా

గాంధిమహాత్ముని ఉపవాస విరమణ

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౪ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమసం॥ ఆశ్వీయుజ బ॥ ౧౨ (౨-౧౨-౧౯౪౦ ఫ.) సోమవారము సంచిక ౫౨

గ్రీకుసేనల మొదటి అపజయము

ఇటలీ సేనలకు క్రొత్తనాయకుడు

నవంబరు ౮వ తేదినుండి ౧౫వ తేదివరకు గ్రీకుతో ఇటలీవారు చేయుచున్న యుద్ధమునుగురించిన వార్తలలో క్రొత్తఘట్టము ప్రారంభమగుచున్న దాయు నిపించుచున్నది. ఎందుకనగా నవంబరు ౧౫వ తేదినాటివార్తలలో గ్రీకుసేనలుఅపజయమునుపొందిన సంగతి తేలియున్నది.

అల్బేనియానానుకొనియుండు గ్రీకుదేశపు పడమటిసరిహద్దునందు ఉత్తరమధ్య, దక్షిణరంగములలో యుద్ధముసాగుచున్నది. ఉత్తరరంగమందు అల్బేనియాలో ప్రవేశించిన గ్రీకుసేనలు కోర్టిజాకు ఉత్తరమున కొన్నిస్థలములను నవంబరు ౧౪ తేదినాటికిపట్టుకొనిరి: ఈ తేదినాటికి మధ్యరంగములో గ్రీకులు కొల్లలపు సేన ఇటలీవారి ౨౦ టాంకులనుచెదరగొట్టినపుడు ౯ టాంకులు గ్రీకులవశమయ్యెను, మరియు ఫ్రాన్సేరి కొండల ఎత్తులనువశమయ్యెను. దక్షిణరంగమున ఖానీనాను పట్టుకొనుటకై లేచియుండిన ౩౦ వేల ఇటలీసైనికులరహ వారిని గ్రీకుసేనలు పాడు చేసెను.

నవంబరు ౫౬ తేదినాటికి ఉత్తరరంగమునఓ హ్రిడుసరస్సుప్రక్కన స్లో జ్రాల్ గ్రామమును గ్రీకులు ఆక్రమించిరి, మధ్యరంగములో కొన్నికొండలు గ్రీకులవశమైనపుడు ఇటాలీయసైనికులు కొందరును, వారిటాంకులుకొన్నియు గ్రీకులవశమయ్యెను కాని ఇటాలీయులుమాత్రము ఈ మధ్యరంగమందు గ్రీకుల ప్రతిఘటననుదాటి వాజా స్సానదివరకు తమసేనలుచేరెనని నారు.

నవంబరు ౬ వ తేదినాటికి ఉత్తరరంగమందు మాసిడోనియా పడమటిభాగమున గ్రీకుసేనలు కొండలమీదికొన్ని కోటలను పట్టుకొనెను. కొంతమంది ఇటాలీయ సైనికులు, వారికొన్ని మరఫిరంగులు గ్రీకుసేనలవశమయ్యెను. మధ్యరంగములో స్టిర్ణాఆనుకోట ఇటాలీయసైనికదళ మొకటి ఒంటరిగచిక్కి గ్రీకులచే ఓడింపబడెను అదళముయొక్క సైన్యసామగ్రి. మరఫిరంగులు గ్రీకులకు చిక్కెను.

నవంబరు ౭వ తేదినాటికి ఉత్తరరంగములో గ్రీకులకు ఇటాలీయుల ఫిరంగులుగాక, మరఫిరంగులు ఎన్నో వశమయ్యెను. మధ్యరంగములోమాత్రము పిందూస్ ప్రదేశములో కొండగుండాపోవు చున్నపుడు ఒకగ్రీకుసైనికదళము శత్రుసేనలకు ఖైదీకావలసివచ్చెను, గ్రీసుదేశపు వాయవ్యాగ్రమున ఇటలీసేనలు కలామస్ నదినిదాటి ముందుకు పోవుటచే గ్రీకుసేనలచట వెనుకకుతగ్గెను. ఈ ౨౮ వ తేదినాటికి కోర్టిజాలో ఇటాలీయసేనలకు ఆహారాదిపదార్థములను చేర్చుటకుమార్గమగు ప్రాగ్రాడెట్సు కోర్టిజాలోడ్డుపైనుండు కెలి ల్ గ్రామము గ్రీకులవశములోనుండెను, ఇందువల్లఇటలీసేనలకు పదార్థములు చేరకుండచేయుటకు గ్రీకుసేనలకు ఒకవీలుయేర్పడినది. మరియు కోర్టిజా పైబుతిదిశలో కొండలపై గ్రీకుసేనలు చేర్చబడియున్నవి. అవికోర్టిజాపైకి ఫిరంగులను ప్రేల్చ గలిగియున్నవి. ఇపుడుగ్రీకుసేనలు కోర్టిజాపట్టణమునుపట్టుకొనుటకై ముందుచున్నవి.

విమానాల దాడులు

విమానాలదాడులవార్తలలో ఇటలీవారు వేసినబాంబులు గ్రీకుదేశపుసైనికసంపదకు ఏమాత్రము నష్టముకలిగించక సామాన్యజనులపైన పడుచున్నట్లును, గ్రీకువిమానాలు ఇటలీవారి సైనికసంపదకే నష్టమునంతయు కలిగించుచున్నట్లు గ్రీకులు చెప్పుచున్నారు.

నవంబరు ౩వతేది కోర్జానోప్ తూర్పున స్థలములపైనను,సలోనీకా, కావ్పానపరిసో పట్టణములపైనను, జానీనాకుదగ్గర ఈశాన్యభాగమున ను ఇటలీవిమానములు బాంబులువేసెను. సలోనికాలో ౫ గ్రీకువిమానాలను క్రిందకూల్చినవి.

నవంబరు ౪వ తేదిఆల్బేనియాలో గ్రీకులు వశపరచుకొన్నచోట్లపైనను, ఏథెన్సునగరము మీదను, గ్రీకుసైనికశిబిరాలమీదను ఫిరంగులపంక్తులమీదను, గ్రామాలమీదను ఇటాలీయవిమానాలుబాంబులు వేసెను. సెలోనీకాలో ౪ఇటాలీయ విమానాలను తమవారు నవంబరు౪వ తేదిక్రిందికికూల్చినట్లు గ్రీకులుప్రకటించినారు.

నవంబరు ౫వ తేదిన యపైరస్ మీదను, ఫలేరమ్ కోస్తాపట్టణములమీదను బాంబులువేయుచుండిరి. ఇటాలీయవిమానాలను గ్రీకువిమానాలు తరిమివేసెను. ఇదేతేదిన కార్ఫూమీద ఇటాలీయులువేసిన బాంబులచే కొన్నిభవనాలుకూలెను, చాలమరణించిరి. ఈరోజు గ్రీకులు ౨ ఇటాలీయవిమానాలను క్రిందకూల్చిరి.

నవంబరు ౬వ తేదినవాలాన్,లారిస్సా, పెట్రాస్,కోరింత్ పట్టణాలపై ఇటాలీయవిమానాలు బాంబులువేసెను. ఇదేతేదినకోరిట్జా, ఆర్జిరోకాస్ట్రో పట్టణాలమీద గ్రీకువిమానాలు బాంబులువేసిరి. జానీనాకాలిబాలీక్ లమధ్యరోడ్డుకానుకొనియున్నకోటలపంక్తులమీదను ఫెస్సా చెరువుదగ్గరను బాంబులువేసెను. గ్రీకు విమానాలుఇటలీవారి సేనలపైనను, అల్బేనియాలో వారివిమానాశ్రయాలమీదను బాంబులు వేసెను.

బ్రిటిషువారిసహాయము

నవంబరు ౫వ తేదినాటికి బ్రిటిషునౌకలనుండి సైనికులు మైటిలీన్ ఛియూస్, క్రేటా ను గ్రీకు దీవులలోదిగెను. గ్రీకుప్రధాననగరము ఏథెన్సులో బ్రిటిషుసైనికాధికారులును, వైమానికదళాధికారులునుకూడచేరినారు. ప్రస్తుతమ్ము బ్రిటిషుప్రభుత్వమువారు గ్రీకుప్రభుత్వమునకు ౫౦లక్షలపౌనులను అప్పిచ్చినారు. తమ సామంతరాజ్యాలనుండికూడ అప్పుపొందవచ్చునని అనుమతించినారు

ఒక ఆస్ట్రేలియా డిస్ట్రాయరునౌక ఏథెన్సు నగరమునకు వచ్చినది,

తుర్కీ ఇచ్చిన అభయము

బల్గేరియాద్వారా గ్రీసుపై దాడిజరుగునో గ్రీసుకు బల్గేరియాగుండా ద్యముండే సరిహద్దును నారక్షించగలనని తుర్కీ అభయమిచ్చినది.

జపాను వైఖరి

గ్రీసునుండి జపానుకు సరకులు తెచ్చువారలను జపానువారు నిర్బంధములోపెట్టక, సముకరింపక పోనిచ్చుచుండుట గమనించదగినవిషయము.

యుగోస్లావియా సడలిపోవుట

యుగోస్లావియాలో సరిహద్దుసమీపంలోని దాస్టిర్, అక్రిడాలమీద ఏవో విమానాలు నవంబరు౫వతేదిన బాంబులువేసినవి. దానినుండి కొంత గడబిడలేచినది. ఈ విమానాలు ఇటాలీయులవని గ్రీకులును, గ్రీకులవని ఇటాలీయులును ప్రకటించినారు. ఈసంఘటననుగూర్చి విచారణ చేసి విమానాలెవరివో తెల్పుటకు యుగోస్లావియా ప్రభుత్వమువారు ఒకకమిషను నేర్పాటుచేసిరి ఈకమిషనురిపోర్టు ఇటలీవారిపై తప్పుతెల్పుటవలన దానిని ప్రకటించుచో యుగోస్లావియా ఇటలీ, జర్మనీలతోగడబిడ కలుగునని, దానిని ప్రకటించరాదని కొందరు యుగోస్లావియా నాయకులు కోరిరి. కాని దానిని ప్రకటించి తీరవలెనని యుద్ధమంత్రి జనరల్ నెడిక్ గారు పట్టుబట్టిరి. వీరు ఇటలీ జర్మనీలతో విరోధముపెట్టుకోరాదనువారు. ఏమైనా ఇటలీయే ఒప్పుకొనేకే నేడిక్ గారిని రాజీనామా నిచ్చునట్లు చేసినారని తెలవచ్చెను. ఇపుడు యుగోస్లావియాప్రభుత్వం వారు గ్రీసు ఇటాలీయ, జర్మనీ ప్రభుత్వాలకుపంపిన ఒక నోటులో ఇకముందు ఇట్టిదాడులజరుగులను తమదేశంపైనికాదు ముందు చూడజాలమనియు, ముందిట్లుజరుగుచో తాము నష్టపరిహారము కోరవచ్చుననియు తెలిపినారు. అయినను, ఈక్రొత్తయుద్ధమంత్రి వచ్చినందువల్ల గ్రీసుతో యుద్ధంలో ఇటలీసేనలకుసహాయపడుటకై బల్గేరియాద్వారా తమసేనలనుపంపుట అనవసరంగా తుర్కీతో విరోధముపెట్టుకొనుట యగునని ఎంచి, జర్మనీవారు తమసేనలను యుగోస్లావియాద్వారా గ్రీసులోకిపంపుటకు అనుకూలమేర్పడినదని ఊహించవలసివచ్చుచున్నది. ఇటలీ ఇతరగా గ్రీసుతో యుద్ధంలో ముందుకుసాగలేకపోవుటచే. జర్మనీనుండి సహాయము కోరుటకై ఆదేశపు విదేశాంగమంత్రి కౌంట్ సియానో గారు జర్మనీకిపోయి వాన్ రిబ్బెన్ ట్రాప్ గారిని కలిసికొనున్నారని ఒకవార్తవచ్చినది

కడపటి వార్త

పిందూస్, కోరిట్జా రంగాలలో గ్రీసుసేనలు నవంబరు ౧౫వ తేదినాటికి కొంత ముందుకుపోయినవి. ఆల్బేనియాసరిహద్దు పొడవునను గ్రీకు, ఇటాలీయసేనలకు ఫిరంగులపోరాటము జరుగుచున్నది. ఇటలీవారిపుడు ఆల్బేనియాలో ఇంతవరకు తమసేనలనడిపించుచున్న నాయకునితొలగించి మార్షల్ బడాగ్లియో గారిని ఏర్పాటుచేసినారు.

— —

శక్తి క్రమేణ క్షీణించుట

మలేరియా జ్వరపీడితులు నిర్బలులగుటచే ఏఆహారమును తినజాలరు.

జ్వరమునిమ్మళలనెందుకు నిశ్శక్తులుగాచేయును? జ్వరపువిషము రక్తములో కలసి, నరస్నాయువులలో ప్రవేశించి, మాంసకలావయవములను బలహీనముగాచేయునని డాక్టర్లు చెప్పుదురు.

కనుక ఈబాధను తప్పించుకొనజాలదు జీర్ణశక్తితగ్గుటచేత కనుక క్రమముగ మలేరియాజ్వరపీడితులు నిశ్శక్తులగుటచే ఏఆహారమును తినజాలరు.

అలసినదేహమునకు ఆహారము అవసరము. హార్లిక్సు తగినదైన ఆహారము. ఇదిజీర్ణశక్తికిఏలాటి హానికలుగజేయక, సులభముగాజీర్ణమై అలసిననరస్నాయువులకు పటుత్వము నిచ్చి, రోగమునుపూర్తిగా నివారించును.

అట్లాంటికు సముద్రంలో బ్రిటను వాణిజ్యమార్గాలు

యూబోటులతోపాటు జర్మనువిమానాలుముట్టడి పెంచుట

ఇప్పుడు అట్లాంటికమహాసముద్రమందు బ్రిటిషువారి వాణిజ్యమార్గములలో బ్రిటిషునౌకలను పోనీయకుండ జర్మనులు "యూబోట్లు" అను నౌకలను, తమవిమానములనుకూడ పూర్వముకంటె ఎక్కువగాపంపించుచు వాణిజ్యమార్గములను బంధింపజూచుచున్నారు. ఈముట్టడి ఇంగ్లీషుఛానలు ఉత్తరసముద్రాలలోకంటె ఎక్కువగా అట్లాంటికు మహాసముద్రములో జరుగుచున్నది. బ్రిటనుతూర్పు, ఆగ్నేయసముద్రతీరములకు దూరముగ బ్రిటిషునౌకలపై అనేకములైన జర్మనువిమానాలు అనేకపర్యాయములు దండెత్తవలసివచ్చిన ప్రతిసారియు వాటితో బ్రిటిషువిమానాలను తీవ్రమైనపోరాటముజరిగెను. నవంబరు ౯ వతేదినాడు ఈవిధముగా బ్రిటిషునౌకలపైకి ౧౫ జర్మనువిమానాలురాగా బ్రిటిషువిమానదళ ... ౧౫ జర్మనువిమానాలకుపైన కూల్చ ... బ్రిటిషువిమానాలకు నష్టము లేదు.

బ్రిటనుపై జర్మనువిమానాల దాడులు

నవంబరు ౮వతేదినుండి ౧౫వ తేదివరకు మొదట బ్రిటనుపైజర్మనుదాడులు తీవ్రముగా లేకుండెను ... వ తేది నాటికి మరలతీవ్రములైనవి.

నవంబరు ... వ తేదిన ... ఇంగ్లండు ఈశాన్యభాగంలోను, స్కాట్లండు తూర్పుభాగంలోను ఈశాన్యతీరములలో కొన్ని మిలిటరీ స్థావరాల ఆస్తియిండ్లుకూలుటచే మనుష్యులు గాయములుసంభవించెను. ౧౩ వతేదిన దాడు ఎక్కువగా ప్రారంభమయ్యెను ... లో ౨౦ ఇండ్లకు నష్టముకలిగెను. ౫వ తేదిని ఒక్కజర్మనువిమానము కూడ లండను పైకి పోలేకపోయినది. రెండు ఇతరపట్టణాలలో ఆస్తులకు నష్టముకలిగెను. ౯వ తేదిన పగలు కూడా ఇంగ్లండులోని చాలచోట్లశత్రువిమానాలేదాడిరిగెను నవంబరు ... తేదికూడనింతే అనాటిరాత్రి మరలవిమానాలదాడులు తీవ్రతరమయ్యెను, లండను, మకాశాలు, హోటళ్లుముఖ్యముగవినాశనమయ్యెను,చాలమందిజనులు చచ్చిరి గాయ

పడిరి. ౧౫ వ తేదిరాత్రికూడ కొంచెముతీవ్రముగా దాడులుజరిగెను ఇంగ్లండుకు నష్టముకొంతజరిగెను.

ఈదాడులలో క్రిందకూల్చబడిన ఉభయపక్షవిమానాల లెక్కలు రోజువారీగా ఇట్లున్నవి-

తేది		జర్మనీ	బ్రిటను
నవంబరు	౩		
"	౪		
"	౫	౭	౩
"	౬	౪	౪
"	౭	౭	౫
"	౮	౧౮	౪

జర్మనీపై బ్రిటిషువిమానాలదాడులు

బ్రిటిషువిమానాలు జర్మనీపైనను, జర్మనీఆక్రమించిన దేశాలపైనను నవంబరు ౪ వ తేదిరాత్రి శీతోష్ణస్థితి ప్రతికూలతచే గొప్పదాడులు జరుపలేదు. నవంబరు ౫ వతేది, ౬ వ తేదిరాత్రులలో బ్రిటిషువిమానాలు జర్మనుల సముద్రపు రేవులలోగాని, నదులరేవులలోగాని, ఎక్కడెక్కడ తమసేనలను ఓడలపైఎక్కించుచున్నారో ఆరేవులపై బాంబులువేసి మంటలువ్యాపింపజేసెను-జర్మనులు తమసేనలను పంపించేసన్నాహములను నిరోధించుటయేదినిఉద్దేశము, నావలనిర్మించు మరెండుకేంద్రములపై ౫ వతేదినాడును పెట్రోలుశుద్ధిచేయుయంత్రములమీదను, విమానములునిలచియుండుచోటులపై ౬వతేదినాడును బ్రిటిషువిమానాలు బాంబులువేసెను ౭వతేదినాడు ౯వతేదినాడు రాత్రికూడ ఇట్లేబ్రిటిషువిమానాలు జర్మనీకిఉపకరించె సైనికసంపదనునాశనముచేయుటకు అనేకచోట్లలో బాంబులువేసెను.

నౌకాయుద్ధములు

అట్లాంటికు సముద్రమధ్యలో న్యూఫౌండులాండుకు వేయిమైళ్ళదూరంలో ఒకబ్రిటిషునావను ఒకసరకులనావను జర్మనుయుద్ధనావయొకటి అవినాటిపైఫిరంగులను ప్రేల్చినదట. నవంబరు ౧౫నతేది పెట్రోలునింపుకొనిపోవుచుండిన శత్రునౌకనొకదానిని ... వేసినది.

చైనాసేనల పురోగమనము

చైనావారు నానింగును అంగ్పోను ఆక్రమించి కాంగ్సీ ప్రాంతమునుండి జపానుసేనలను తరిమివేసినతర్వాత, సముద్రతీరంలోని యాంచౌపై దాడిప్రారంభించినారు నవంబరు౧౫ తేది ఒక చైనాసైనికదళము ఆపట్టణంలోచేరను. యాంగ్జినదీప్రాంతంలోనుండి జపానుసేనలు తొలగిపోయినందున. షాంఘాయి నాంకింగులలో ఉండి చైనావారి వ్యవహారములు సాగుచున్నవి కియూకియాంగు దగువనున్న మటాంగు ఆక్రమించబడెను. ఇచాంగుపట్టణముపై ... చేయుచున్నవని చైనీయులుచెప్పుచున్నారు. ఇంతలో నంకింగునగరముపై బాంబులువేయుటకు పోయిన వేదారిలో పారిపోయినవి ౮౦౦ జపాను విమానాలలోనొకను ... ఆయుధముల జపానువారు తమసేనలను ... చైనాసేనలపై దెబ్బతీసి ... స్వాధీనపరచుకొన్నట్లు ప్రకటించినారు.

కాంగ్రెసు - సంస్థానములు

స్వరాజ్యము! (బ్రిటిషిండియాలో)

బాధ్యతాయుత ప్రభుత్వము!! (సంస్థానములలో)

ఈస్వాతంత్ర్య శంఖారావము భారతదేశమునకు చెందినదేకదా! అయినచో సంస్థానప్రజల స్వాతంత్ర్యసమరముయెడ అఖిలభారత కాంగ్రెసు ఏల నైఖరితెప్పెను, ఏసమయమున మారుతూవచ్చినది, సంస్థానములయెడ కాంగ్రెసువారి భావికార్యక్రమ మెట్టిది — మొదలగువిషయములు చారిత్రకదృష్టితో విపులముగాచర్చించి పరిష్కరింపబడినది.

గ్రంథకర్త:—(వెనుక అఖిలభారత కాంగ్రెసుకార్యవర్గసభ్యులును, అఖిలభారతసంస్థానప్రజామహాసభాధ్యక్షులును, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులునునగు)

శ్రీ॥ డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు

వెల ఆరు అణాలు.

దేశోద్ధారక గ్రంథమాల, సికింద్రాబాదు

మక్తేదారు న్యాయవిరుద్ధమైన చర్యలు

(ఒక విలేఖరి)

నాగసానిపల్లి (జోగిపేట తాలూకా)

ఈ గ్రామం సంగారెడ్డి ... మైళ్ల దూరములో నున్నది. జనసంఖ్య సుమారు ౧౧౦౦. 150 సంవత్సరముల నుంచి మక్తా గ్రామముగా శ్రీమతి వరలక్ష్మమ్మ గారి స్వాధీనములో నున్నది. ఇక్కడి రైతులు ... పట్టణములో చేరి పట్టె ప్రజల కష్టసుఖాలు, సాగు పంటల పనిపాటలతో నిమిత్తం లేకుండ ప్రతి యేటి వచ్చే దమ్ముతో ఖుషాసాగ కాలము గడుపు చున్నారు.

నాగరికత పెరిగిన కొలది పట్టణజీవనము అధిక వ్యయముతో కూడియున్న దను విషయము అందరు తెలిసినదే. వ్యయమధికమైనప్పుడెల్ల ఆదాయము పెరుగు మార్గము ఆలోచించు చింతయే కాని, ప్రజల సౌఖ్యములను కోర్చిన చింతయుండదు.

గ్రామము మక్తా కాక పూర్వము బందోబస్తు అయియుండెను. బందోబస్తు రికార్డులో రైతుల వద్ద మక్తేదారు గారు ఎక్కువ తీసుకొనరాదని ఫర్మాను కలదు. మక్తేదారు గారు అమలు జరుపలేదు. సర్కారువారు గ్రామము ధర్మకార్యముల కిచ్చినారని గానవిూచేయుచున్నారు. సర్కారు ... ముఖ్య జీంగునని దొంగసాక్షులు చెప్పి మాహాయ ఒక్కొంటికి ఆరు ఆణాలు చొప్పున ఎక్కువ గా రైతులవద్ద వసూల్ చేసి నల్పైలయిదు సంవత్సరముల నుండి అనుభవించిరి.

మూడు నాలుగు సంవత్సరములనుండి ఈ అదనపు ఆణాల అధికం నిలిచిపోయినది. ఎక్కువగా పోర వలసిందే మోయను అక్కతో, మళ్లి బందోబస్తు చేయించి రైతుల స్వాధీనములో ఉన్న భూములను మక్తేదారు గారిమరమ్మతు భూముల నిచ్చాకచక్యముచే నిరైతుల భూముల పైన పన్ను అధికం వేయించిరి. కొన్ని తమ స్వంత భూములుగ వ్రాయించుకొనిరి. పశువుల మేపు నిమిత్తము సర్కారువారు నిర్ణయించిన బంచరాయిపోరంబోకును సేద్యానికిచ్చి పన్ను వసూలు చేసుకొను చున్నారు.

ఈ గ్రామములో రెండు చెరువులు గలవు. ఈ రెండు చెరువుల శిఖం ఈ శిఖంలో ... బంచరాయి వ్రాయించి ఫలితము తామే పొందుచున్నారు. ఈ కారణము వలన పశువుల మేతకు యిబ్బంది పడుదురు. పూర్వము యీ గ్రామము సర్కారువారి అధీనంలో వున్నప్పుడు నూటికి ... చొప్పున పశువుల మేపుకు బంచరాయి యిచ్చియుండిరి. ఇప్పుడు మీరు బందోబస్తులో నూటికి పది యకరముల చొప్పున బంచరాయి ఖాయం చేసి పశువులకోరు కొట్టినారు. భూమి పోరంబోకు గా ఏర్పాటు చేసి ఈ సంవత్సరము వారి స్వార్థము నకై యకరమొకటికి రెండు రూపాయల చొప్పున నజరానా తీసుకొని సేద్యమునకు యిచ్చినారు. ఇంతే కాక మూడు నూటయిరువది యెకరముల భూమికి ఆయకట్టుగానుండు చెరువుల నజరానా కొట్టుకొన్నారు. పిల్లల చదువులకు నాయబు గారి నజరానాలు. మహాసూల్ దారు గారి మామూళ్లు మొత్తాల మక్తేదారు గారి మందులు ఆ నేరములు చేయబడుచున్నవి. ఖుష్కీ భూమికి ఒక్కొరూపాయి ఏర్పాటు చేసి యిచ్చిరి. ... భూమికి ఇతర ... యకరమొక్కింటికి ... యనమిది అణాలు ఎక్కువ బందోబస్తు వారిల్లు ఖాయపరచలేదు.

వీరికి గోత్రములు కాక మరొక కుర్వలపై దృష్టి పారింది. గొర్రెల నాగళ్లు మున్నగు తమా, తోటలు లాగుతవా నిత్యప్రయోజనమైన గొర్రెల కొరకు మేతెం మకని ముప్పై సంవత్సరాలనుంచి గొర్రెల మేతకై సర్కారుకు కిస్తు చెల్లించుచు, పట్టాపొంది అనుభవించుచున్న కుర్వల భూమిని వీరు కింద (పొరంబోకు) బందోబస్తు వారిచే వ్రాయించి భూములు గుంజుకున్నది. తెలిసీయు గత్యంతరము లేక మన స్వంతస్థిని కై కుర్వలు జిల్లాలలో దరఖాస్తు పెట్టు కున్నారు. ఫలితము తేలుట కెంత కాలము పట్టునో కాని యిప్పుడైతే మక్తేదారు గారి బెదిరింపులకు గురి కావలసి వచ్చుచున్నది. ప్రస్తుతము కుర్వలు మక్తేదారు గారికి గొర్రెల్లు, గొర్రెలు, దసరాను యిస్తు వచ్చిరి. ఈ సారి దింటానికి గుట్టకు నిక పొలము లేకుండ చేసెను మక్తేదారు గారు. గొంగళ్లు మక్కెలలో పని యుండవని పలికి కొని మామూలు ఉత్పన్నం కా యిస్తు వచ్చిన వట్లు లేదని కోతను చెరువులలో నీరు త్రాగనివ్వమనియు, చెరువుకగ్గర మనస్సు బందెలో పెట్టుదుమనియు, బెదరించుచున్నారు. ధర్మప్రభువు కల్పించిన హక్కులను నిషేధి గొర్రెలపై యింత యెగ మేలనో! బందెల ... కొంతవరకు సంపాదించు మనకలరు.

ఆంధ్రమహాసభాధ్యక్షుని వరంగల్ పర్యటన

(ఒక విలేఖరి)

వరంగల్లు, ౨౦ ...

౨౮-౧౦-౪౦ శుక్రవారం ఆంధ్ర మహాసభాధ్యక్షులగు మందుముల నరసింగరావుగారిని ... పేటలో స్థానిక ప్రముఖులు, మరియు యితర యువకులు పుష్పమాలాలంకృతులను చేసి, ఊరేగింపుగా తీసుకొని వచ్చి శ్రీయుత పర్చా రంగారావుగారి గృహమున విడిది చేయించిరి.

౨౯-౧౦-౪౦ అధ్యక్షులవారు వరంగల్ తాలూకాలో చేరిన పున్నపూర్, వరదన్నపేట, మరియు యితర గ్రామములకు వెళ్లి అక్కడి రైతులతో మాట్లాడి తిరిగి వచ్చిరి. అదే సాయంత్రం 3 గంటలకు శ్రీపర్చారంగారావుగారు, శ్రీ రామనోత్త్యేశ్వరరావుగారు, యింకొందరితో వర్ధన్నపేటకు వెళ్లి, పాకాల్ చెరువును చూచివచ్చిన పిమ్మట, పోతనాంధ్ర గ్రంథాలయమువారు తాలూకా సంఘసభ్యులును, ... సభ్యులును మరియితర సభ్యులును అధ్యక్షులవారిని సన్మానించిరి. పాకాల్ తాలూకా ఆంధ్రజనసంఘాధ్యక్షులగు శ్రీమద్దాల పురుషోత్తమ శాస్త్రిగారి యాజమాన్యమున సభ జరిగెను. గ్రంథాలయపక్షమున, మరియు తాలూకా ఆంధ్రజనసంఘపక్షమున అధ్యక్షులవారికి సన్మానపత్రము లొసంగబడెను. శ్రీయుత మందుముల వెంకటేశ్వరరావుగారి గృహమున ఉపహారవిందొకటి యేర్పాటు చేయబడినది. శ్రీమంతుల రామానుజరావుగారు అక్కడి సభ్యుల కష్టమున ఆ సాంఘిక నగములు లేకపోవుటచే కలిగిన నష్టములను, గ్రామాధికారి యిబ్బందులను అధ్యక్షులవారికి తెలియపరచిరి. జయజయ ధ్వానములతో సభ ముగిసెను.

తర్వాత అధ్యక్షులవారు హనుమకొండకు వెళ్లిరి. ౩౦-౧౦-౪౦ తేదిన శ్రీయుత మందుముల నరసింగరావు, స్థానిక సుమారు (౭౦) మంది ములుగు, నర్సంపేట తాలూకా సంఘము వెర్పాటుచేసి సుమారు ౨౦౦ మంది రైతులతో ఇష్టాగోష్ఠి సలిపి వారందరిని మహాసభకు సభ్యులను గా చేర్పి సంస్థను బలపరచ జేసిరి. పిమ్మట రామప్ప దేవాలయము చూచి తిరిగివచ్చిరి. అదే సాయంత్రం 4 గంటలకు హనుమకొండలోని రాజరాజనరేంద్రాంధ్ర భాషానిలయమున వారికి సన్మానపత్రమొసగబడెను. అనంతరం వరంగల్ శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయమున వారికి సన్మానపత్రమొసంగబడెను. ఆ గ్రంథాలయమునకే ఆంధ్రవిద్యార్థిసంఘము, ఆర్యవైశ్య సేవాసంఘమువారు మొదట కొత్తవాడ చిన్న పల్లి పద్మయ్య శ్రేష్ఠిగారి గృహమున కొనిపోయి నిలిపినారు. సుమారు ౬౦౦ కు పై జనములో సభ కూడెను. అచ్చట ఆంధ్రాధ్యక్షులవారికి ఖద్దరు దండలతో, పుష్పమాలలతో అగ్రాసనమిచ్చి సంగి ఆంధ్రవిద్యార్థిసంఘమువారు ఆర్యవైశ్య సేవాసంఘమువారు సన్మానపత్రములొసంగిరి. ఆ పనుక పోతన కృష్ణమూర్తి గారొక సన్మానపత్రమొసంగిరి. అట్టి సన్మానపత్ర స్వీకారానంతరం అధ్యక్షులవారు గంభీరోపన్యాసమొనర్చిరి. పిమ్మట మందుముల నర్సింగరావుగారు రైతుల కష్టసుఖముల తెల్పుచు ఆంధ్రమహాసభకు అందరు హృదయపూర్వకముగా తోడ్పడవలెనని, పిమ్మట కాంగ్రెస్‌సముల తో సభముగింపబడెను.

పిమ్మట భూపతి రామన్న శ్రేష్ఠిగారి మేడపై వర్తక సంఘము వారొసంగిన సన్మానపత్రము స్వీకరించి వర్తకుల యొక్క కష్టసుఖములకై రామయ్య గారిచే యేర్పాటైన వర్తక సంవత్సర కార్యకలాపముల జరిగినది. తమ ఆధిపత్యమును తెలియపరచి, తాము నివారణ విషయము కాలోచించుమని నుడివిరి.

హనుమకొండలో కొందరు సేవాసంఘము వారు, ఓరుగల్లు ఆంధ్రజనసంఘమువారు, ... తాలూకా ఆంధ్రజనసంఘమువారొసంగిన సన్మానపత్రములు స్వీకరించి ... ఎన్నో మాటలు ... తెలిపిరి.

ఆంధ్రమహాసభాధ్యక్షుల ప్రబోధము

(ఒక విలేఖరి)

౧-౧౧-౧౯౪౦

౮-౧౧-౪౦ శనివారము యీ గ్రామంలో మీ ప్రారంభోత్సవ సన్నివేశం, వ్యాసపాఠశాల అన్నియు మూసివేసి, ... అందరు సకలజనులందరికి వెళ్లి జ ... చాలినంత మంది తమ అధిక్యముకై అసమ్మతి కలుగు తీర్మానించుకొనిరి. గత శుక్రవారం మధ్యాహ్నము ప్రతి ఆ ప్రసంగ సభాధ్యక్షులైన మందుముల రామచంద్రరావుగారును, పూర్వపు అధ్యక్షులగు నరసింగరావుగారును పర్చా రంగారావుగారు మున్నగు వారు భువనగిరి సోమయ్యగారి యింట్లో బసచేసి ప్రజలకు తమ భావి కర్తవ్యమును వెల్లడించి, స్థానిక వైశ్య వజన సంఘమును, పద్మశాలీయ రాత్రిపాఠశాలను, శ్రీకృష్ణ గ్రంథాలయమును చూచి ప్రజల పరిమితముగా సహాయం తీసుకొనే విధానము ... వెళ్లిరి.

పెద్దగోపవరం

విద్యాసౌకర్యలోపము

(ఒక విలేఖరి)

౫-౧౧-౧౯౪౦

ఈ గ్రామము మధిర తాలూకాలో చేరినది. ఇప్పుడు ఈ గ్రామస్థులకు రెండు వ్యాపారములు గలవు. ఒకటి సరియైన బాట ఏర్పాటు, వీరు చుట్టుప్రక్కల గ్రామాలవారికిగూడ వినియోగించును. వర్షాకాలము ఇక్కడ ... వాగులో మోకాలిలోతువరకు ప్రవాహము నిలిచి యుండును. బనిగండ్లపాడు, గోవిందు, గంధం సూరారం, వీరనాయని మున్నగు గ్రామాలకు ధేరాచలంవరకు పోవువారికి ఇది బాటయైయున్నది. వారందరికి గూడ ఈ ఆటంకమును తొలగింపవలసినది మిక్కిలి అవసరము.

ఇక్కడ విద్యాసౌకర్యముకూడ సరిగా లేదు. ఈ గ్రామమునుండి సర్కారు ముఖాసీలకు ప్రతి యేట ఆదాయము రూ 3000 లు. దీనితో లోకల్ ఫండు పన్ను సుమారు రూ ౫౦౦లు ఈ సొమ్ము బస్తీలకు వినియోగపడుచున్నది. కాని ఈ గ్రామజనులకు తగినవిద్యాసౌకర్యములు లేవు. ఈ గ్రామంలో సుమారు 30 మంది చదువుకొనే పిల్లలున్నారు. బడిలేదు. లోకల్ ఫండు బడి ఏర్పాటు చేయించుటకై విద్యాశాఖవారికి మొఱపెట్టుకొంటే ప్రయోజనము లేకపోయినది. ఈ గ్రామంలో ఒక గ్రంథాలయమున్నది. దానిపాలక సంఘమువారు ౧౩౪౯ ఫ లో బర్ఫనాజిర్ గారిని దర్శించి, బడి ఏర్పాటు చేయించుటకై కోరగా వారు పిల్లలను బడినిగ్రాంటుపాటశాలకై పంపించగోరిరి. ఈ గ్రామానికది ఒక మైలుదూరము కగ్గా మోకాలిలోతు ... లో ౯-౧౦ ఏండ్లవారు అంతదూరముపోయి భోజనానికి యింటికి వచ్చుటకై మూడు నాలుగు సారులు ... అవస్థను చెప్పుకొన్నను, నాజిర్ గారేమియు చేయజాలరైరి.

కాని తర్వాత బనిగండ్లపాడు ప్రధానోపాధ్యాయులగు ధర్మప్రభువు వెంకట్రామయ్యగారు ప్రత్యేకంగా ఒక సహోపాధ్యాయుని పంపించుచు ఈ గ్రామబాలురకు తమబడికి ప్రవేశము కల్పించి, తిరిగి ఇండ్లకు చేర్పుచుండెను. తర్వాత మూడు మాసాలకు ఆ పధానోపాధ్యాయుడు మరొక వాడకు పంపబడి క్రొత్తవారు వచ్చిరి. ఆ క్రొత్తవారు సహోపాధ్యాయుని పంపుటమానిరి. ఆయినను గ్రామస్థులు పిల్లలను బడికి పంపుచుండిరి. కాని పిల్లలు తమకు క్రొత్తగా వచ్చిన పంతులు చెప్పేమాటలు అర్థమగుట లేదని బడికి పోవుటమానుకొనిరి. వీరలు శాస్త్రీయముగా ... పుట్టినరోజాలలో కష్టము కాకున్నది.

బీద రైతుల యిబ్బందులు

ధనికుడు రైతులభూముల నాక్రమించు కొనుట.

మేము వరంగల్ జిల్లా మొలుగు తాలూకా లోనిమల్లెకట్ల అను గ్రామాల కాపురస్తులము. గోదావరినదిప్రవాహమువలనఏర్పడిన లంకపైన సామ, మక్క, తెల్లజొన్న వేసి పంటలుపండించుకుంటూ సర్కారు శిస్తు యకరం ౧కి రూ. ౬-౧౦-౭ చొప్పున చెల్లించుచుంటిమి. మహమ్మదలీ సుబేదారుసాహెబుగారి పర్యటనసమయంలో గోదావరివలనబరామదు అయిన లంకను నుమాకుదయచేసినారు. మాకు ఉండబడిన ౧౫ సంవత్సరముల స్వాధీనమందును ౧౩౩౭ ఫసలీ శ్రీరాజా వెంకటకిష్టం రాజుయినాకా బ్రిటిషువారుసదరు గ్రామాదుల గడ్డలకొరకై దరఖాస్తు పెట్టినందున యకరంనకు ౨-౪-౦ చొప్పునకేవలముగడ్డలేపట్టా యిచ్చియున్నారు. మాభుక్తంలోవుంచబడినలంకనుయివ్వలేదు. ఈలంకయెంతమాత్రముగడ్డలిలకు సమీపించిలేదు శ్రీరాజాగారుస్థితి పలుకుబడిగలవారు కాబట్టి మాస్వాధీనమందు ౩౦౦ యెకరముల భూమిని తొలగించి వారిస్వాధీనంలోకితీసుకొని యకరం ౧కి రూ. ౨-౪-౦ శిస్తుగట్టుచున్నారు. దీని విషయములో మాటలో ప్రతికచ్చేరిలోకి అనేక దరఖాస్తులు యిచ్చియునవికూడచేసుకోనయినది, దీనినిగురించి యేమాత్రమువిచారణ కాలేదు. సివాయెభూమి నిమాబీదరైతులకు యిప్పించే యేర్పాట్లు చేయగలరు. (౧) లేక సర్కారువారి తరఫునఆయినా హర్రాజుచేయించిన అధిక లాభముగానుండును. హైకోర్టులో ఎట్లుఏర్పాటు చేసినను సంతోషమని తలంచుచున్నాము. సుల్తాను నౌరీమ్యానేజరుగారు ౧౩౪౩లో వచ్చినసమయములోలంకనుగురించి పటేల్ పట్వారీలనుండి తెలసికొనివారికిలంకు పట్టాలేదనియు మరియుదీనికి దాఖలాఉన్నయెడల చూపవలసినదని ప్రశ్నించగాయేమి ఆధారముచూపలేదు.

వారిస్వాధీనం ౧౩౩౭ నుంచి౧౩౪౯ ఫసలీవరకు యకరంనకి ౭-౧౦-౭ చొప్పునబాకీలెక్కలు చేయించగా ౩౩౦౦౦ వేల రూపాయిలు వారిపై బాకీలేలెను. చెల్లించినది లేనిదిమాకు తెలియదు. ౧౩౪౮ ఫసలీలో అబ్దుల్ గాసీల్ ఖాన్ గారు జిల్లాజమాబందిసమయంలో నాగవరంసివాయిలో ౨౦౦ యకరములలంకను వీరికికాకుండా యితర రైతులకుహర్రాజుచేయవలసినదిగా పైసలాపట్టీలోవ్రాసినారు. కానిఆప్రకారము జరుగుటలేదు. అదిగాకను పటేలు పట్వారీలు కూడ వారితో కలసిమెలసియుండి ప్రతిసంవత్సరము

దేవాలయముస్థితి

బ్రాహ్మణులవింతచర్యలు

మహబూబునగరము, ఆబాను ౨౯

(ఒకవిలేఖరి)

ఇచ్చటఅయిదు ఆంజనేయఆలయములు యూడుశివాలయములు ఊరిబెలుపలగుట్టపై ఒకవిష్ణుఆలయంకలవు విష్ణుఆలయం మర్యాదీలుకొందరు సాహుకార్లు ఒకపూజారీచే రోజురెండుపూటలు పూజాదికములచేయించుచున్నారుకాని ఊరిలోనిఆలయముల అడిగేవుహారుభావుడులేదు ఇచ్చటిబ్రాహ్మణులు కార్తీక శ్రావణమాసములు తప్పతక్కినమాసములలోపూజించరు అప్పుడు టెంకాయలురావాటానవనిలుండురు కనుక పూజించుగుడిలోనికొందరు అభిషేకించేస్తామని పాలుసంపాయించి కాఫీతోఆత్మారామునికి అర్పిస్తారు మరికొందరు దీపారాధనకై నూనెసంపాయించి ఇంటిలోపూరీలపండుగచేస్తారు మరికొందరు ఇంటిలోనిదీపానికై గుడిలోయున్ననూనెనుతీసుకువెళ్ళుతారు ఇంకకొందరు ఈగుడినాదిఈగుడినాదిఅని వాదిస్తారు. ఇందరు మహనీయులుండికూడా ఆలయములోనిదేవునిఆదుగరు. ఎవరైనవచ్చిటెంకాయలుకొట్టామంటె ఒకరిపైఒకరుబడి తీసలాడ్తారు. ఇందుకుకారణం ఊరిలోనిపెద్దలగువారు శ్రద్ధతీసుకొనపోవుటయే.

క్రొత్తగా తేలినట్టిలంకు భూమిని పట్టా క్రింద ఆమలుచేయుచున్నారు. శ్రీవారు సివాయిలంకు భూమినియకరం ౧కి రు. ౧౫౦ంచొప్పున బిటిష్ యిలాకా రైతులకు హర్రాజు చేయుచున్నారు. కానిఇట్టిభూమిక్రొత్తగాతేలినది హర్రాజుస్వతంత్రముసర్కారువారిఅధికారమేకాని వారికిలేదు. దీనివిషయములోఈకాలదినాలలో శ్రద్ధవహించి సైనాతీర్మానము చేయగలరని ప్రార్థించుచున్నాము, మరియువారిని ఎదిరించి మేముబీదరైతులముపైరవిచేయుట చాలదుర్లభము. సర్కారువారే పైరవిచేయుగలరని మేమందరముకైపులము ప్రార్థించుచున్నాము,

ఇట్లు రైతులు,
౧౫-౧-౪౭

దీనిపై హిందూ ముసల్మాను రైతులసంతకాలు, అంగుష్టముద్రలుజేసిపంపినారు.

(గో ప. సం.)

ఆరోగ్యశాలకై ౧౦ సం. నుండి ప్రయత్నము

కల్లూరు, ౬ ౧

మాయీ గ్రామము ౨౦౧౦ వేల జనసంఖ్యతో మామకొని మప్పుప్రక్కగ్రామములను బంగా రెండుమైళ్లలోపుగల పూళ్ళుసహితము సంబంధముగలదిగానున్నది. ఇది తాలూకామధ్యప్రదేశమయి భద్రాచలప్రయాణీకులకు మజిలీస్థలమయి నిరంతరముజనవ ...డిచేవిరాజిల్లుచూ ఆరోగ్యశాల సామీప్యమునలేక పలువిధముల రోగపీడితులయి, అనేకవిధములుగా యిబ్బందిపడుచున్నారు. తాలూకా ఆరోగ్యశాలకుపోవలెనన్న ౨౪ మైళ్లదూరములోగల డివిజను ఆరోగ్యశాలయునిల్లేకలదు. మాగ్రామములో రెండు సంవత్సరములనుండి పనిచేయుచున్న డాక్టరు య. సుబ్బారావు గారికి మందులవసతిగా ఖర్చులకై సహాయమిప్పించిన ప్రజలయెంతయు కృతజ్ఞులు. నేటికి పది సంవత్సరములనుండి ప్రయత్నిస్తూయున్నాము, ఇప్పటివరకు ఫలితము ఏమియుతేలలేదు

ఆంధ్ర నాయకుల పర్యటనము

(స్వ-వి)

తెల్లాడ, ఆబాను ౩౦

ఈరోజు, సుప్రసిద్ధనాయకులునూ, నిజాంరాష్ట్రాంధ్రజనోద్ధారకులునూ అగు శ్రీ మందుముల రామచంద్రరావుగారునూ, జిల్లా ఆంధ్రజనసంఘాధ్యక్షులును, కనీకంటి రామారావుగారునూ. మున్నగువారు మా యీగ్రామము దీనజనోద్ధరణకై బయలుదేరి ఖమ్మంనుండి ౧౦ఘంటలకువిచ్చేసిరి. రైతుసోదరులు మున్నగు యావజ్జనము గుంపులుగాచేరి శ్రీవారిని పూలమాలికలతో నలంకరించి తమకష్టసుఖములను విన్నవించుకొనిరి. కార్యదీక్షాతత్పరులగు శ్రీవారు కడుశ్రద్ధతోవిని ఆంధ్రజనోద్యమమును గురించి ... చక్కగాఉపన్యసించి రైతులసంతసింపజేసిరి. పిదప గ్రంథాలయమునుసందర్శించి ఇచ్చటి ముఖ్యాంశములను కొన్నింటినివ్రాసుకొనిశేషించిన పర్యటనకై, బయలుదేరిరి.

[ఈగ్రామం వరంగల్ జిల్లాలోని ఏ తాలూకాలో నున్నదో తెలుపరాదా? గో-సం]

కష్టపడి వార్షికసహాయ సంఘము

కొండపాకయ్యగారి వితరణము

ఖమ్మంమెట్టు, ... ౧

శ్రీయుతులు రైతునాయకులు క. హనుమయ్యగారుసెక్రటరీ తాతా సీతారామయ్య, వేములపల్లిభాస్కరరావుగార్ల పర్యటనసమయమున రెండువందలరూపాయిలు కొండ పాపయ్యగారు ప్రస్తుతము ధనసహాయ్యము ప్రారంభించుటకు ఇచ్చినారు. ఆయనతరుపున ... శ్రీ పాపయ్యగారు వర్తకవ్యాపారమునందుంచి, గొప్ప వినయముయిచ్చుటకు ...జేసినారు. ఆనేక సంస్థలకు దానధర్మములకు పెద్దమొత్తము ఇచ్చినదాత.

కమ్మవిద్యార్థులు కమ్మవిద్యార్థిసహాయసంఘము వారికి కృతజ్ఞత తెలుపుచున్నాము. ... యిల్లు, భావిమరమ్మత్తుపూర్తికాక విద్యార్థులు అనేక పడుచున్నారు. సంఘమునకొంత ... వద. ఆందుకు శ్రీయుతు ... హనుమయ్యసోదరి. తాతా సీతారామయ్యగార్లు ... బూరాకాపురం ... మరియుఇల్లూరు ... నపాటి. ముఖ్యముగా గ్రామములలో ఈసెలవుల్లో, ... పర్యటనచేయుకలరు. కమ్మసహాయము ... దాలు త్వరగాయిచ్చినోపవగల ... ప్రార్థించుచున్నాము.

ఇట్లు
కె. కోటయ్య,
ప్రెసిడెంటు.

వనపర్తి సంస్థానము

౪౦ దినాలకు గణపతికి మోక్షం

అధికారుల వింతచర్యలు

ఆలూరు, ...

(ఒకవిలేఖరి)

మాగ్రామములో హిందూ విద్యార్థులుకొందరుకలసి శారదాభక్తసమాజమను పేర నొకసంఘమును, శ్రీమాన్ శ్రీరంగం అప్పలాచార్యుల అధ్యక్షతనోస్థాపించబడినయుండెను. శ్రీ వెంకోబరాయసుబేదార్ గారిభవనములో భాద్రశుద్ధ చవితి విఘ్నేశ్వరపూజలుప్రారంభించి శాస్త్రప్రకారము మాఘునిసములదీక్ష ఉపన్యాసములతో ముగింపబడెను. పిదప, విఘ్నేశ్వరుని చెరువులో వేయుటకుపూనుకొనిరి. ఈసంగతి స్థానికోద్యోగులకు తెలిసి ... ఆయుధధారులైనరక్షకభటులను పంపి, తమనిర్గమించిరి. ఈవిషయమునుగూర్చి అంతకుపూర్వమే అధికారులతో ఎన్నియోమారులు ప్రార్థించినను ఈఉత్సవము "జనదు" అనివిద్యార్థులప్రార్థనలను వ్యర్థపరచిరి. ౩౦తేదీలో చిక్కపల్లిరామచంద్రరావుగారు మాగ్రామమునకువిచ్చేసిరి. వెంటనే విద్యార్థులందరు వారితో ఈవిషయము తెలుపుకొనగా, ఇచటిపరిస్థితులన్నియు బాగా పరిశీలించివెళ్లిరి. పిదప, కోర్టునాజరుగా వారొవిచ్చేసిరి.యథాపూర్వము ప్రార్థనాపత్రములుపంపుకొనిరి. వారుఅనుగ్రహించి ... పత్రములాలకించి పైవజాబితాప్రకారం హుకుమిచ్చిబకుమఅన్నివారి మాతాలుకదారుగా ... చ్చిరి. వీరుజాబితాప్రకారం అనుమతమునకు ... దినములముద్దతుపై ప్రకటన జారీచేసిరి. ముద్దతుదాటిన ... ఏలాటిఆక్షేపణ చూపకలేదు. ఆయినను ఈఉత్సవము "...జి" అని ... విద్యార్థులకు పంపబడుచున్నపై ... వాయిదా పోయినను, కోర్టు జముగారిదగ్గర ... ఇచటుమిసల్ గూవహాఖల్ దస్తర్ చేయబడెను. ఇటువంటిమావిద్యార్థుల కష్టపరిస్థితిని ... హనుమంతరావుమున్నగువారు ఊరేగింపు ఉత్సవమునుజరుపుటకు కోర్టుకచేరీలో అనుజ్ఞనిప్పించి కృతజ్ఞతావందనములకు పాత్రులైరి

రేమిడిచర్ల

మద్యపాన నిరోధక ప్రథమ బహిరంగసభ

౨౬-౧౦-౧౩౫౦ ఫ

నేడు ఈగ్రామమున మద్యపాననిరోధ సంఘము ... వారి యాజమాన్యమున మహాజనసభ సాయంకాలము శ్రీ దేవరకొండ అనంతపద్మనాభశాస్త్రి ... గారిఅధ్యక్షతను మహావేశ ... ఆయిదువందల శ్రోతలతో ... జరుపబడెను

కార్యక్రమము

(౧) ఆధ్యక్షునిఎన్నిక (౨) దైవప్రార్థన (౩) సభప్రారంభ (౪) అధ్యక్ష ఉపన్యాసము (౫) ... (౬) ఉపన్యాసములు.

సకాలమునకు పోలీసు ఉద్యోగులును, గిర్దావరును ... వచ్చి, సభలోని శ్రద్ధగావినిరి. పోలీసువారు ఉపన్యాసములోగల కార్యదర్శి ... వ్యాసము, ... నకళ్ళను ... వ్రాసుకొని ... ఈయబడినది. ... హైదరాబాదు ... ప్రభువుగారి ఫర్మానులు మొదలగునవి ... చూచిపెట్ట బడినవి.

అఖిలభారత పంజరిపహా సభ

...

...

గోలకొండపత్రిక

విక్రమనామసంII ర ఆశ్వీయుజ శుII ౧౨
సోమవారము

అమెరికా అధ్యక్షుని ఎన్నిక

ఉత్తర అమెరికా ఖండములోని మధ్యభాగమును ఇంగ్లీషులో యునైటెడ్‌స్టేట్సు ఆఫ్ అమెరికా (అమెరికా సంయుక్తరాష్ట్రము) లేక యూ. యస్. ఏ.) అని యందురు. ఆదేశము వైశాల్యము ౩౭లక్షల ౭౩-వేల చదరపు మైళ్ళకుపైగా యున్నది. అందలి జ సంఖ్య ౧౨ కోట్లకు మించి యున్నది.

అమెరికా సంయుక్తరాష్ట్రములో విశేషభాగము ఇంగ్లీషు మాట్లాడు వారున్నారు ఫ్రెంచి, జర్మనీ జాతులవారును లక్షలకొలదిగా కలరు. కాని వారును రెండు మూడు తరాలచ్చటనే యుండిన తర్వాత అమెరికనులు అను నామకరణము పొంది ఇంచుమించు ఇంగ్లీషు మాట్లాడు జాతిగా పరిణమింతురు.

పూర్వము అనగా ౨౫౦ సంవత్సరాల క్రిందట ఆంగ్లదేశమునుండి అనేకమంది అమెరికాకుపోయి నిలచిపోయిరి. వారిపై ఇంగ్లాండు ప్రభువులు అధికారము చలాయించు చుండిరి. కాని ఆంగ్లజాతి యెచ్చటికి వెళ్లినను స్వతంత్రత కోరునట్టిజాతి. తమ ప్రభువే కానిండు తమభాష మాట్లాడువారే కానిండు తమ మాతృదేశమువారే కానిండు వారు తమపై సర్వముగా పరిపాలన చేయుసంతనేపు సహించియుండిరి. కాని కొంత కాలమైన తర్వాత అమెరికాజనులు తమ పక్షాన కొందరి ప్రతినిధులను ఎన్నుకొని పార్లమెంటుకు పంపుదుమని చెప్పిరి. ఇంగ్లాండులో పార్లమెంటువారీ కోరికను నిరాకరించిరి. అమెరికనులకు కోపము వచ్చెను. "మామచ్చటలేమో మీకు కావలెను. మా పైకము మాత్రము కావలెనా? మా అభిప్రాయాను గుణ్యముగా మీరు పరిపాలింపనొల్లరు కాని మీరు చెప్పినట్లుగా మేము వినవలెనా మీకు మాపై పన్నులవిధించు అధికారమెందులకుండవలెను? మాకు ప్రాతినిధ్యము మీరియ్యకుంటే మేము మీకు పన్నుల నియ్యము (No taxation without representation)" ఈవిధంగా తర్కించి అమెరికావారు ఇంగ్లాండుపై తిరుగుబాటుచేసిరి. ఉభయ దేశాలకును యుద్ధము జరిగెను. ఇంగ్లీషువారే ఓడిపోయిరి. క్రీ. శ. ౧౭౭౬ వ సంవత్సరములో అమెరికావారు తమ స్వాతంత్ర్యమును ప్రకటించిరి. దానికి ముఖ్యకారకులును మొదటి అధ్యక్షులు అయిన జార్జి వాషింగ్‌టన్ అనువారు. అమెరికాలో రెండు శాసనసభలుకలవు. వాటిపై అధ్యక్షుడుకాంచి సర్వరాజ్యాంగాన్ని నడిపేవాడు అధ్యక్షుడు. నాలుగేండ్లకొక పర్యాయం అమెరికాలో ఎన్నికలు జరుగును. అధ్యక్షపదవికై గొప్పధనికులు, పలుకుబడి కలవారు లక్షలకొలది డాలర్లను ఖర్చుచేసి ప్రజల వోట్లకై అయిదారు మాసాలు హోరాహోరీగా ప్రయత్నాలు చేయుదురు. ఏ అభ్యర్థికి అత్యధిక సంఖ్య వోట్లువచ్చునో అతడే అధ్యక్షుడగును. జార్జివాషింగ్‌టన్నును అమెరికనులు రెండుమారులు అధ్యక్షునిగా నెన్నుకొనిరి. మూడవ పర్యాయముకూడా ఎన్నుకొందు మనిరి. అది న్యాయంకాదు. ఇతరుల కవకాశమియ్యవలెను అని వారు మూడవ పర్యాయము అధ్యక్షులగుటకు నిరాకరించిరి.

ఇంతవరకు ఈ ౧౫౦ ఏండ్లనుండి రెండు పర్యాయములు వరుసగా అమెరికాసంయుక్తరాష్ట్రములో రూజువెల్టుగారు అధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి. ఈ ౧౫౦ ఏండ్లనుండి లేని కొత్త ఆచారమును వీరిప్పుడు తెచ్చిపెట్టిరి. వీరు మొన్ననే మూడవపర్యాయము అభ్యర్థిగానిలచిరి. ఇప్పుడు మరల నాలుగేండ్లకు గారు అధ్యక్షులుగా నుండగలరు. అమెరికా అధ్యక్షునికి సంవత్సరానికి ౭౫వేల డాలర్ల జీతమును ౨౫ వేల డాలర్ల ప్రయాణం ఖర్చులున్ను మొత్తము ౧ లక్ష డాలర్లు ఇత్తురు. (ఒక్కడాలరు నాలుగు పావలీ రూపాయిలడిగా నుండును) రూజువెల్టుగారు బ్రిటిషువారి కపారముగా ఈ యుద్ధములో సహాయపడుచున్నారు. ఇప్పుడు వారి ప్రత్యర్థిగానైన విల్కీగారు ఓడిపోయినారు. రూజువెల్టుగారు అధ్యక్షపదవికై నిలచినప్పుడు కొలది దినాలక్రిందటనే తాము యూరోపు యుద్ధంలో పాల్గొనమనియు, తమచేతనైనంత సహాయము తటస్థులుగానే యుండి బ్రిటిషువారికి చేయుచుందుమనియు తెలిపియుండిరి. ఈభావాలు అమెరికా ప్రజలకు సమ్మతమైనట్లు వారివోట్లే నిర్ణయించుచున్నవి.

అమెరికా రాజ్యాంగము చాల ఆదర్శప్రాయమైనట్టిది. అచ్చట వాక్ నిరోధములేదు. సభానిరోధము లేదు. విచారణలేకుండా యెవరికిన్ని శిక్షయియ్యరు. నిరంకుశ మనసదిమచ్చుకైననులేదు! ఎవరికిన్ని బిరుదులియ్యరు. ఆదేశములో లార్డులు, రాజాలు, నవాబులు, సర్ బిరుదాంకితులు, వైకౌంట్, మార్క్వెస్, ఇత్యాది బిరుదావళీవిరాజమానులైన మహాజనులులేరు. అందరును సమానులే. ఆదేశములో వెట్టిలేదు. బలవంతపు శొగారీలేదు. బానిసతనములేదు. ప్రాథమికస్వత్వములు నుగూర్చి ప్రత్యేకముగా నిబంధనలుచేసి నాటి కేలాంటి లోపము కలుగనట్లుగా పరిపాలించు చున్నారు. ఈ వివరణ వ్రాయవలెనన్న ప్రత్యేక చర్చయే అవసరమగును కాన దానిని గురించి యిప్పుడింతకన్న విపులముగా చర్చించజాలము.

నాందేడు పోలీసు అధికారి

హైదరాబాదు(దక్కన్) ౯౫.

నాందేడు నుండి యస్. యన్. రెడ్డి జిల్లాపోలీసు మొహతమీము గారు రెలవై నెలకైపై సగినమువస్తియున్నారు. వారిస్థానములో మౌల్వీ నూరల్‌హక్ సాహేబుగారు ఇప్పుడుపనిచేయుచున్నారు. యన్. యన్. రెడ్డిగారిని వైద్యులు సర్టిఫికేటు .... రూపాయల కీతముగా .... చేసినారని తెలియవచ్చిన్నది.

"అక్బరు, ఔరంగజేబు ఇండియాను విభజింపలేదు"

పాకిస్థాను ఉద్యమఖండనము

ఆంధ్రరాష్ట్ర హిందూమహాసభా తీర్మానములు

(స్వకీయవిలేఖరి)

బెజవాడ, నవంబరు ౫

ఆంధ్రరాష్ట్రీయ హిందూమహాసభా సాధారణసమావేశము నిన్న మధ్యాహ్నం ౨ గంటలకు బెజవాడ రామమోహన, గ్రంథాలయంమేడమీద త్రిపురనేని రామస్వామిచౌదరీగారి అధ్యక్షతక్రిందజరిగినది. రాష్ట్రీయకార్యకారిణీసంఘపునూతనఎన్నికలు పూర్తిగావించిరి.

అధ్యక్షుడు త్రిపురనేని రామస్వామిచౌదరీగారు బారిష్టరు — తెనాలి.

ఉపాధ్యక్షులు దేశపాండ్య సుబ్బారావు పంతులుగారు (వకీలు — నంద్యాల)

కావుబహద్దరు అంగరా రామారావు పంతులుగారు [అమ్మకేలు, రాజమండ్రి

రావుసాహేబు ఏ. గోవిందరెడ్డిగారు [నెల్లూరు

ప్రధానకార్యదర్శి డాక్టరు యర్రమిల్లి జగన్నాథశాస్త్రిగారు [మండపేట, తూర్పుగోదావరి]

సహాయకార్యదర్శి కాళహస్తి రామనాథంగారు నెల్లూరు

కార్యకారిణీసభ్యులు ధారా వెంకటనరసింహశాస్త్రిగారు [బాపట్ల]

ఆరేకపూడి రామనాథం చౌదరిగారు [అమ్మకేలు, బెజవాడ]

కోశాధిపతి చుండూరి వెంకటరెడ్డి శాస్త్రిగారు బి. ఏ. [బెజవాడ]

మండూరి లక్ష్మణగుప్తగారు [నెల్లూరు.]

అద్దంకి వెంకటరమణయ్యగారు [బెజవాడ]

పెదప్రోలు సూర్యనారాయణగారు ,,

చుండూరి వెంకటయ్యగారు ,,

అఖిలభారత హిందూమహాసభాధ్యక్షవరణము

మధురలో డిసెంబరు ౨౭, ౨౮, ౩౦ తేదీలలో జరుగబోవు అఖిలభారత హిందూమహాసభకుగాను యీ క్రిందివారిని అధ్యక్షపదవికి సూచించిరి.

వినాయక దామోదరసావర్కారు,

డాక్టరు బి. ఎస్. మూంజీ

భాయిపరమానంద,

౩ ఈసెలాఖరులోపల మధురసభకు వెళ్ళగోరు హిందువులందరు బెజవాడఆంధ్రరాష్ట్రీయ హిందూమహాసభ కార్యాలయమునకు దరఖాస్తులు పంపవలెను.

౪ ఆంధ్రరాష్ట్రమందువచ్చే రెండు నెలలనుయీ క్రిందికార్యక్రమము నిర్ణయించడమైనది.

౧ జిల్లామహాసభల నేర్పరచుట.

౨ ముఖ్యపట్టణమునకొక ప్రచారకసంఘము నుబంధుట.

౩ పలుగుబోట్ల గ్రామసభలను స్థాపించుట.

౪ రాష్ట్రీయమహాసభకు సమావేశపరచుటనుగురించి వచ్చేసంఘసభలో నాలోచించుట.

బహిరంగసభ

పర్వతనేని కామయ్యచౌదరీగారి అధ్యక్షతక్రింద దివ్యజ్ఞాన సమాజమందిరములో సాయంకాలము ౬ గంటలకు బహిరంగసభజరిగెను. హిందూసంఘాభిమానులు అనేకులు విచ్చేసిరి.

పెదప్రోలు సూర్యనారాయణరావుగారు విశ్వబ్రాహ్మణ సభానాయకులు మాట్లాడుచు మహిందూసంఘము బహుబలహీనమై యున్నదనియు ఆంధ్రరాష్ట్రములో చాలఅలస్యముగా హిందూ సభానిర్మాణము జరిగినదనియు, మహమ్మదీయులు ఎట్టిపట్టుదలతో తమసంఘము నభివృద్ధి పరచుచున్నారో అంతకన్న గట్టిదీక్షతో హిందువులు మహాసభను బలపరుచవలెనని చెప్పిరి. నేటికార్యక్రమముచూచి ఆంధ్రములో హిందూయువ్వనము మహోత్సాహములో అల్లుకొనిపోవునని విశ్వసించిరి.

వంకర వెంకటేశ్వరరావు గారు హిందూమహాసభను గ్రామగ్రామమున శాఖలనుస్థాపించి ఈ ప్రశ హిందూదేశము .... బలపరుచవలెననిరి.

పాలుపరాటి నాగభూషణము గారు ఇదివరలో ఆర్యసమాజము చేసిన హిందూసంఘసేవ అపారమనిరి.

కాళహస్తి రామనాథం గారు (రాష్ట్రకార్యదర్శి) నెల్లూరులోజరుగుచున్న హిందూ సభోద్యమమును వర్ణించిరి. నెల్లూరిపట్టణములో హిందూసభా కృషిప్రశంసనీయముగ జరుగుచున్నదనిరి. మాటలవలన గాక చేతలవలన చక్కటి కార్యక్రమము హిందూసభకు మావలెనని హెచ్చరించిరి.

మండూరి లక్ష్మీనారాయణగుప్తగారు ఆంధ్రరాష్ట్రములో హిందువుల యైకమత్యమును అపేక్షించిరి. పాకిస్థాను, ఉద్యమము నతీవ్రముగ ఖండించిరి. ఢిల్లీసుల్తానులు బాబరు అక్బరు అఖండసతీవ్రముసల్మానుపాలకునాను గల ఔరంగజేబుకూడ ఇండియానువిభజింపుటకై యోచనలను చేయలేదు. జిన్నా సాహేబు బహాదర్ యార్జంగు గార్ల ప్రచారప్రతిఘటించుటకు హిందూమహాసభను దక్షిణాపథములోను ముఖ్యముగ ఆంధ్రావనిలో బలిష్ఠమైన యుద్యమముగాచేయవలెననిరి.

అవసరాల రామారావుపంతులుగారు (పూర్వ ప్రతూప్పు గోదావరిజిల్లా పట్లిక ప్రాసిక్యూటరు) మనవిచేయుచు సృష్ట్యాదినుండియు భారతవర్షము ఏకఖండమనిరి. వేదములుచెప్పినా ఆర్షులు చెప్పినవి ఋషులు వర్ణించినా అవిధముగా సెలవిచ్చిరి. పురాణములు వివరించినా ఆదేప్రకారము యుద్బోధించెను. భారత చక్రవర్తులు, ఢిల్లీ పాదుషాలు, చివరకు బ్రిటిషు ప్రభుత్వమువారుకూడ నేటివరకు భారతదేశమునంతను ఏకఖండముగా భావించియే పాలించిరి. పాలి చుచున్నారు. భావిలోకూడ యీయేర్పాటువిధానముభిన్నమురాదు లేదు. భారతదేశసమాజ (భూగోళ) స్థితిగమనించినను, దేశసాంప్రదాయములనుజూచినను, చరిత్రఘోషించినను భారతమంతయు ఒకటేగాన దేశవిభజన కుటిలవాదము గ్రహింపదగినదనిరి.

కోట వెంకటచలం పంతులుగారు (బెజవాడ) శ్రుతి స్మృతి పురాణ గాథలతో హిందువుల అధిక్యతను వర్ణించుచు హిందూ మతోద్ధారణకై మహాసభను సమర్థింపుమనికోరిరి సురీ శ్రీకుమారే హిందువులను మేల్కొల్పుచు మహసభప్రాంత ప్రాంతములోను ప్రాకటకు కారకులగుచున్నారు. ఆంధ్రరాష్ట్రములో హిందూసభబలపడుచున్నందులకు సంతసించిరి. కాలిం ఖానాలను ఆంధ్రావనిలో వీధి వీధికి గ్రామగ్రామానికిపెట్టవలెననిరి.

త్రిపురనేనిరామస్వామిచౌదరిగారు దక్షిణాపథములోను ముఖ్యముగ ఆంధ్రావనిలోను హిందూమహాసభను కట్టుదిట్టముతో నిర్మాణముచేయవలెననిరి.

మహావ్యక్తియును, గొప్పరాజకీయవిమర్శకుడునగు డా. యర్రమిల్లి జగన్నశాస్త్రి (ప్రధానకార్యదర్శి)గారు గంభీరోపన్యాసము నిచ్చిరి. హిందూమహాసభనిర్ధారణముగ రాజకీయసంస్థయనివాదించిరి. ముస్లింలీగును కాంగ్రెసువారు అనేకరీతుల గణన చేయుచుమచ్చిరి యిండియాలోని మహమ్మదీయప్రజకంతకును ప్రాతినిధ్యస్థలీగుయని అంగీకరించిరి. అందుచేతమహమ్మదీయప్రజాబాహుళ్యమునకు కాంగ్రెసు ప్రాతినిధ్యమువహించుటలేదని - ఇంక కాంగ్రెసు ఎవరికి ప్రాతినిధ్యము వహించుచున్నది. హిందూ ప్రజానీకనిర్ధారణముగుచున్నది. ఈవిషయమునుకాంగ్రెసువారు అంగీకరించిన హిందూమహాసభరద్దుచేసెదనని స్వాతంత్ర్య సావర్కారు మహాశయుడు నాకొనుచున్నాడు. జిన్నా సాహేబు అనేకవంగలసార్లు కాంగ్రెసును హిందూ సంస్థయని నొక్కిచెప్పెను. బ్రిటిషు ప్రభుత్వమువారును "హిందువులకేవున కాంగ్రెసు" అనుచున్నారు. ప్రపజారిపాలనావిధానము (Democracy) అధికసంఖ్యాకులసమ్మతిపై నడుచుచున్నది. అదే విధముగ ఇండియాలోకూడ మెజారిటీ సంఘము వారిసమ్మతిపై రాజ్యపాలన సాగవలెను. అల్పసంఖ్యాకులహక్కులను హిందూసభకాపాడును ఆంధ్రహిందూమహాసభ యింతటినుండి యితరరాష్ట్రసభల వలెనే పనిచేయగలదు. అధ్యక్షుని ఉపన్యాసముతో సభముగిసెను.

ట్యూషన్

ఒకపార్సీ అండర్ గ్రాడ్యుయేట్ పిల్లలకు ట్యూషన్ చెప్పుటకు కోరుచున్నాను. పాఠ్యవిషయములన్నిటిలోను తర్ఫీయదు యున్నవాడను.

వివరములకు.—

బాక్సు నెం. 234.

గోలకొండ పత్రిక ఆఫీసు ద్వారా.

బహిరంగలేఖ

సూర్యాపేట వర్తకసంఘ కార్యదర్శి గారికి సూర్యాపేట.

అయ్యా!

మనరాష్ట్రములో ప్రధమమునమనగ్రామమందే వర్తకసంఘముస్థాపితమై మధ్యకాలమునుల్ల రూపుమానీ, సుమారునాలుగుమాసములకుపూర్వము తమకృషివల్లపునఃస్థాపితమైనందులకు మీకెంతయో వందనీయులు, మనసంఘస్థాపితమగు కాలమందు భువనగిరిలక్ష్మీనారాయణగారు "విద్యావిద్యార్థినిధి" అనుపేరుతో ప్రతిగిర్నికి ప్రతియూనాణములోనుప్రతికమీషను దారుపద్దను ఒక్కొక్కదమ్మమంచి చాలశ్రద్ధతోనిధినివసూలుచేసిరి అప్పుడుఎక్కువశ్రద్ధవహించినవారు మా సమునకు సుమారుమూడు రూపాయిలవరకు ధర్మాదాయమువసూలగునని అంచనావేసిరి. మీరుసంఘముస్థాపించినతర్వాతనుండి అట్టిధర్మాదాయముకమీషన్ దార్లుమాత్రమీవసూలుచేయదలెననియు, ధాన్యమునకుగాని, అపరములకుగాని, శనక్కాయలకుగాని ఖండికి అణాచొప్పున రైతులచెంత తీసుకొనవలెననియు, కమీషన్ దార్లనుండి మీసంఘాధికార్లువసూలుచేయుచున్నట్లువిన్నాను. నేటివరకు మనగ్రామంలోకమీషన్ దార్లుఅలాగునచే ధర్మమునుపేర రైతులచెంతతీసుకొనుచున్నారు. వర్తకసంఘము స్థాపితమైనది మొదలు నేటివరకు బాకాపురమునుండి ... దలకుపైగావసూలైనదని నేనుగట్టిగాచెప్పగలను. దీపావళికిసంఘమునప్రమాణపరచి యెంతవసూలైనదియు ఏమిచేయదలచినదియు తెలుపువారలకు అందువ్వాను. నాసలహాయేమిటంటేమనగ్రామంలోకల గ్రంథాలయమునకున్ను హైదరాబాదులోగలబాలికలన్నతపాఠశాలకును సహాయముచేసినచో మాసంఘమునకెంతేనిపేరుండును. మనగ్రామంలో కమీషన్ దార్లు ధర్మాదాయముతీసుకొనుటేగాని వర్తకసంఘంవారు వసూలు చేయుటలేదని చాలమందిఅనుకొనుచున్నారు. మీవంటి కార్యదీక్షకలవారు వసూలుచేయించుటకే దంటేనామనస్సునమ్ముటలేదు. యేవిషయం గాని ప్రతికాముఖమున గాని లేక సంఘగివమున గాని తెల్పగలరని ప్రార్థితులు.

ఇట్లు,

కే. నరసింహారావు,

సూర్యాపేట.

దీపావళీ బొమ్మల ప్రదర్శనము

(ఓ.ని.) హైదరాబాదు(దక్కన్) ౫౫:

ఎప్పటివలె ఈసంవత్సరముకూడ శ్రీమతి పుష్పాలతులశమ్మ (కీ. శే. పి వి. నాయుడుగారి ధర్మపత్ని, గారిభవనమున (సుల్తానుబజారు.)దీపావళినాటినుండి మూడుదినములవరకు దీపావళి బొమ్మలప్రదర్శనము ఆనందప్రదముగాజరిగినది. శ్రీమతి తులశమ్మగారును, వారికుమార్తె శ్రీమతిరాధాబాయిగారును బంధువులతో, ప్రదర్శనమును మనోహరముగా నేర్పరచిరి ప్రతిదినము సాయంత్రముకలి రాత్రి బ్రొద్దుపోవువరకును వివిధ్వప్రాంతములనుండి స్త్రీరిజనులు వచ్చి ప్రదర్శనమును దర్శించి, కొబ్బరికాయలు అరటిపండ్లు ఫలహారములొసగి పొయ్యుచుండిరి అసంఖ్యర్పణములందు వచ్చువారివినోదముకొరకు వీణాగానము ఏర్పాటుగావించి ఏర్పుపడియుండెను. ప్రదర్శనమంతయు ఎలెక్ట్రికుదీపములు కడుకౌశల్యముతోఅమర్చబడినందున చూచువారియానందము ద్విగుణముగా నుండెను.

ఈసంవత్సరపు ప్రదర్శనములో "ఇంద్రసభ" అమర్చబడినది. ఇంద్రుడు సభచేసియుండుట, రంభ.ఊర్వశి మేనక, తిలోత్తమ మున్నగుఅప్సరలు ఇతరపరిజనము జారడాములు సభవలెంకరించియుంచుట, చాలమనోహరముగా నుండెను.

ప్రతిదినమువచ్చుమందు అతిధులను అతిధులను శ్రీమతులు తులశమ్మగారును రాధాబాయమ్మగారును మర్యాదచేయుచు తాంబూలములతోను మహాసనద్రవ్య ములతోను సత్కరించుచు. సత్కరించుచు నుండిరి. ఇట్టిప్రదర్శనముల తాత్కాలికమును,ఆనందమును కూర్చుటేకాక కళోపాసనను ప్రోత్సహించుచు దేశమునకు సహాకారముచేయగలుగునని చెప్పవలసిన పనిలేదు కనుక ఈసోదరీమణుల కృషి ప్రశంసార్హము.

మ.ఘ.వ. ప్రభువుగారికి బ్రిటిషు ప్రభుత్వ అభినందనములు

రెసిడెన్సీలో విందు, సత్కారము

హైదరాబాదుపై మానికదళము కూల్చిన జర్మనువిమానభాగమును బహూకరించిరి.

హైదరాబాదు, ౫ ౧౧

మ-ఘ-వ నిజాం ప్రభువుగారు బ్రిటిషు ప్రభుత్వమువారిని యుద్ధవిమానదళము నొకదానిని సమకూర్చుటకై ౧ లక్ష పౌనుల నొసగియుండిరి గదా! దానితో "హైదరాబాదు ఫైటర్ స్క్వాడ్రాను" అనుపేరుతో బ్రిటిషుప్రభుత్వ వైమానికసేనలో నొకదళమేర్పాటు చేయబడెను. దానితర్వాత నిజాం ప్రభువుగారు మరి ౫౦౦౦౦ పౌనులను బ్రిటిషుప్రభుత్వమువారికిచ్చిరి. ఆవిమానదళము బ్రిటిషుదీవులపైకి దాడివెడలిన జర్మను విమానాలన్నిటిలో ఒకదానిని పోయినఫిబ్రవరి ౩ వ తేదీన సముద్రములోనికి కూల్చిరి. అవిమానము యొక్క కొన్ని తునకలు చిక్కినవి. వాటిలో 'ఫీకన్యూ' మధ్యభాగము ఒకటియు, ఒక ఛేదునుగలవు. వాటితో ఒక విజయచిహ్నము తయారుచేయించి బ్రిటిషు ప్రభుత్వ విమానశాఖమంత్రిగారు మ-ఘ-వ-నిజాం ప్రభువుగారికి బహూకరించగలరని అప్పుడుపై హైదరాబాదు ఫైటర్ స్క్వాడ్రాను దళమునారు ప్రయోగించి వగుండ్ల దెబ్బలగుర్తులు స్పష్టముగానుండెను.

నవంబరు ౩ వ తేదీ రాత్రి ఆ విజయచిహ్నము రెసిడెన్సీలో రెసిడెంటుగు గౌ౹౹ సి. హెచ్. గిడ్నీగారిచే మ-ఘ-వ- నిజాంప్రభువుగారికి సమర్పించుకొనబడెను. ఆసందర్భమున గొప్పవిందు కూడ చేయబడెను. ఆవిందుకు బేరారుయువరాజుగారు, దిలిపతిమణి సతీసమేతులైన మొఅజంజా బహదర్‌గారు, సాహెబ్జాదా బసాలత్ జాగారు, సాహెబుజాది నవ్రాసున్నిసాబేగంగారు, లైటులనరబిల్ సర్ అక్బర్ హైదరిగారు మున్నగువారలు వచ్చియుండిరి. విందుజరిగిందెడిబల్లమధ్యభాగమున అవిజయచిహ్నము ఉంచబడి, పలువురవాకర్షించెను.

రెసిడెంటుగారి ప్రశంస

విజయచిహ్నమును బహూకరించుచు రెసిడెంటుగారు ఇప్పటియుద్ధములో, పూర్వమహాయుద్ధములోవలెనే మ ఘ-వ నిజాంప్రభువుగారును, హైదరాబాదుప్రజలును చేసియున్న, చేయుచున్న సహాయమును దీర్ఘముగా ప్రశంసించి, హైదరాబాదు ఫైటర్ స్క్వాడ్రాను ఇప్పటియుద్ధములో శత్రువుకు నష్టము కలిగించువిషయము చేసినఘనకార్యములను, చూసివ్రజ్ఞను అభినందించుచు సార్వభౌముడుపంపిన తంతిసందేశములను, వాటికి సమాధానముగ శ్రీనిజాంప్రభువుగారు తమఆనందమును తెల్పుచు పంపిన తంతిసందేశములను పూర్తిగా చదివి వినిపించిరి.

హైదరాబాదు ఫైటర్ స్క్వాడ్రానువారాయి వరాగస్టు నెలలో ౧౦ జర్మనువిమానాలను క్రింద కూల్చెను. పూర్వమహా సంగ్రామములో నిజాంప్రభువుగారు వైమానికయుద్ధంలో సహాయముగా బ్రిటిషుప్రభుత్వమువారికి ౧ లక్ష పౌనులను ఇచ్చినారు. దానితో అప్పుడు హైదరాబాదు స్క్వాడ్రాను' అను ఒకవిమానదళము ఏర్పాటు చేయబడియుండెను. అదిఇప్పటికినిగలదు. ఈజర్మను లాక్రమించినదేశాలపైనను తిరిగిబాంబులు వేయుచున్నారు. ఇంతేగాక వారికేల నిధికై హైదరాబాదు సంస్థానప్రజలనుండి వసూలుచేసిన, నిమ్ము ౧౦ లక్షలలోను, పాయిగాలనుండివసూలు చేసిన ౧౫ లక్షలు, నవాబ్ సాలార్ జంగుగారినుండి ౧౦ వేలపౌనులు, జాగీరుదారులనుండి ౩ లక్షలకు మించినధనము ఇట్లుమొత్తము ౧౪౦౦౦౦ పౌనులతో "హైదరాబాదు స్టేట్ స్క్వాడ్రాన్" గిమానదళము ఏర్పాటుచేయబడుచున్నది. ఇది వీర మంచిపేరుపొందునని తమకునమ్మకముకలదని రెసిడెంటుగారు చెప్పి విజయచిహ్నమును బహూకరించిరి.

మ. ఘ, వ. నిజాంగారి సమాధానము

మ-ఘ-వ- నిజాంప్రభువుగారు సమాధానము చెప్పుచు తమకిచ్చిన విజయచిహ్నములోని విమానపుతునక మహాగొప్పగా చెప్పుకొనుచున్న శత్రువిమానదళము భగ్నమగుచున్నదనుటకు నిదర్శనమనిచెప్పిరి. జార్జి చక్రవర్తిగారు తమప్రజలతోపాటు తాము ధైర్యముతో కష్టము లనుభవించుచున్న సంగతి గొప్పవిషయమనివారుచెప్పిరి. అట్టివారు ఎంపిన తంతి సందేశములందరికిని ధైర్యము నీయగలవనిరి.

తర్వాత మ-ఘ-వ- నిజాంగారు తమకు ఆబహుమతినిచ్చినందుకు కృతజ్ఞతను తెలిపి, దీనికి బదులుగా హైదరాబాదువిమానాల స్క్వాడ్రాను యొక్క అధికారులకు హైదరాబాదు సంస్థానఘనతకును, బ్రిటిషువిమానదళప్రసిద్ధికిని తగిన ఒకబహుమతి నివ్వదలచితిమని చెప్పిరి.

తుదకు ఆవిమానదళములో పనిచేయుచున్న వారియొక్కయు ఆరోగ్యమును కాంక్షించుచు త్రాగవలసినదని విందుకువచ్చినవారలను కోరుచు ప్రభువుగారు తమ యుపన్యాసమును ముగించిరి.

— —

హైద్రాబాదు స్త్రీల మహాసభ

బేగం మెహిదీయార్జంగు అధ్యక్షత

హైదరాబాదు(దక్కన్), ౫ ౧౧

హైద్రాబాదుటౌనుహాలులో బేగం మెహిదీయార్జంగుగారి అధ్యక్షతలో ౧-౧ నవంబరు నాడు స్త్రీలమహాసభజరుగును. యువరాణులును తదితరులును చాలామందిసభనలంకరింతురు. సభలో వయోజనవిద్యావ్యాపనము రాష్ట్రమంతటను వెంటనేచేయుటకై ప్రభుత్వమువారి ప్రజలనుకోరుమతీర్మానము ప్రతిపాదింపబడునుమరియు బాలబాలికలకు అనుకూలమైన స్నానాలను విరివిగా నగరములో ఏర్పాటుచేయవలెనని తీర్మానమును శరదక్షిణములున్నకునని పరిమితముతో కూడినదై యుండవలెననియు హిందూ స్త్రీలకు వారసత్వపుహక్కు బ్రిటిషిండియాలోనుండునట్లుగా నుండవలెనని మరియొక తీర్మానమును ప్రతిపాదింపబడును.

గ్రామజనులయభ్యుదయముకై దివానీలోనే కాక జాగీర్, పాయిగాలలో ఎక్కువశ్రద్ధవహింపవలెనను తీర్మానము చేయబడును.

— —

జాబులు

సనాతనుల దుష్ప్రచారము

బాల్యవివాహనిషేధశాసనానికి వ్యతిరేకముగా స్వార్థపరులగు సనాతనప్రచారకులైన ఎస్. టి. రామాచారి, మరియు బ్రాహ్మణ్యపెల్ గారు గోలకొండపత్రిక మునలిఅవ్వవలె కనుపించుచున్నదనియు, తెల్లకాగితముపై నల్లగీతలనియు, ఎన్నెన్నియో ఆక్షేపణలనియు విక్రమ భాద్రపద శు॥ ౧౫ వ వాణిదివ్యవాణిలో ప్రకటించినది. కేవలమువీరు టెక్కనూరుసంతలో చేసినదుష్ప్రచారమునకు ఖండనము. గోలకొండపత్రికలో "సనాతనులసంతకములు" అను శీర్షికచే గావించిన అవమానమును దుఃఖమొందుచుకొనుటకు దూషించిరే కాని నిజమిసుమంతయు కానరాదు. ఇట్టి ప్రగల్భవాక్యముల నేనిజమనినమ్మి నిజానిజము తెలిసికొనక ప్రజాహితవారపత్రికయని పేరుకొనిన ది ప్రకటించుటము తప్పగుపనులు న్యాయదూరము. మంటిక లుపుకొనుటయే కాని ఇతరము కాదు.

టెక్కనూరిలో సనాతనకర్షద్వేషరచి బాల్య వివాహనిషేధశాసన ప్రతికూలతీర్మాణమేక గ్రీవముగా అంగీకరింపబడినదని దివ్యవాణిలో వ్రాసిరి. టెక్కనూరిలో పైసభజరిగినది శుద్ధాబద్ధము గాన పైఅంశములపరిశీలన చేసైన పక్షపాతముకదలి 'దివ్యవాణి' యథార్థముల ప్రకటించు గాక.

ఇట్లు,
చాడా పెద్దశంకరయ్య శర్మ,
టెక్కనూరు, తా॥ కామారెడ్డి.

బ్రిటిషుపత్రికలు-మాగతి

శంకరంపేటనుండి రాజేశ్వరశర్మ గారొక పెద్ద మెరకు వ్రాసినారు. అదంతయు ప్రకటింపవీలులేదు. దానిసారాంశ మేమన.

నిజాంరాష్ట్రంలో బ్రిటిషిండియానుండివచ్చు పత్రికలపై ఇంగ్లీషులో అడ్రెసులుండును. మాట పొప్పజవానులకు ఉర్దూతప్పయితరం రాదు. అందు చేతమాకుసరిగా చేరవు. టపాల్వారితో మెరపెట్టుకుంటే వారికి మరుకుంటారు. సంపాదకులకు వ్రాస్తే సత్తముపై జవాబుదొరకదు- మేమునరిగా పంపుచున్నాము మీటపాల్వారి నేవిచారించుకోండనిరి, ఇకమాగతియేమి. టపాల్వారా తెలుగు కాని, ఇంగ్లీషుకానినేర్చుకోరు, బ్రిటిషిలాకావారా ఇంగ్లీషువదలరు. మాకొరకై ఉర్దూలోఅడ్రెసులు వ్రాసిపంపజాలరా? తుదకు తెనుగులోనైనా విలాసములు వ్రాసిఅతికించిపంపుతే టపాల్వారు కాకున్న ఎవరైనావారికిచదివిపెట్టి బాటచూపగలరు.

ప్రయోగములు ఎట్లున్నవి

సనాతనులకు మనవి

అశ్వలాయన ప్రయోగరత్నమందు
వరేకన్యావలోకయేత్
సాక్షిణం సమ్యగివలోకయేత్
పరస్పరావలోకనమే మాత్రవివాహ.

మొదట కన్య వరుని చూడవలయును. వరుడు కన్యను చూడవలయును. ఉభయుల ప్రేమచూపులకలయికనే వివాహమని నిర్ణయమగుచున్నది. ఇట్టివివాహమును మీరుబాల్యవివాహమందురా? అటులైన ప్రయోగకారులు పసిపిల్లలకు పుస్తెలు కట్టించిరా? పిల్లలకు ప్రేమ, ప్రపంచము తెలియునా! తలిదండ్రుల ప్రేమతప్ప తక్కినవిషయం తెలియనుగా. పన్నెండు దాటిన స్త్రీకి జ్ఞానోదయం కలుగుచుండును. పదహారు దాటిన పురుషునకు జ్ఞానోత్పత్తి యగుచుండును. మీరు చెప్పునది యొకటి చేయునది ఒకటి. ప్రయోగ మొకటే, ఇదిగో చూడండి. వివాహమైన నాలుగవనాడు నాకబలి అయినతర్వాత పాన్పు అని చేయుదురు అదియేమిటి భార్యాభర్తల ఒకమంచముపై కూర్చుండబెట్టియుంచి (పునర్భావితమ్మిత్య కృష్ణపర్వతి) అనుగర్భాధాన ఖండల చదివి తర్వాత కొడుకుకలిగెను అని ఒక బొమ్మను అలంకరించి భార్యాభర్తల ఒకరిహస్తమునుండి ఒకరిహస్తమునకు ఇప్పించి, పిల్లవాడు మూత్రముచేసినని చందనము చల్లుదురు. ఇది బాల్యవివాహమును సూచించుచున్నదా! ఇంకోవిషయం స్థాలీపాక ప్రయోగమందు (నేకాంకకీరంనా స్వామి) వివాహతి జన్మాంతరాగ్ని సంరక్షణ చేయునని సంకల్పం (శ్వాసహా ప్రాణానాయమ్య) భార్యతోసహా హోమకాలమందు ఆచరునంచేయుమటని యున్నది. చిన్నపిల్లఅయిన తలిదండ్రులు శోధించరు, పైపాన్పువిషయము హోమసంకల్పము సరియగుచున్నది. ప్రయోగ అభిప్రాయం వయోవివాహమని. ఇంకోవిషయం ఊట్నే స్త్రీరీలందరు భార్యాభర్తలచే సుగంధద్రవ్యముల ఒకరిచేఒకరికి పెట్టించి ఎంగిలెడింతురు దీనిసేకూడులు అనుభోకలు ముడిపించుట ఆనియాంద్రు.) వయోవివాహమని ప్రయోగములనుమండ మీరు బాల్యవివాహమని అసత్యప్రచారము చేయుట హాస్యాస్పదము. మీరు ఏఆధారముబట్టి బాల్యవివాహము నిర్ణయించుదురు అట్లున్న పైప్రయోగకారుడు చెప్పినవాక్యములు అసత్యములా! పైవాక్యములు అశ్వలాయన వివాహమందు చూడుడు. ఇట్టి అసత్య ప్రచారముచేసి బాలికల అన్యాయపరుపకుడని మిమ్ము ప్రార్థించుచున్నాను.

ఇట్లు
పల్లె జానకిరామశర్మ
ముంగాబుతగిరు

ఖాసిం కాశీపత్రి గ్రంధాలయము

హైద్రాబాదునగరంలో హకీం మహమ్మద్ ఖాసీంఅనేవారుండిరి. వారు అనేక తాళపత్రగ్రంధాలను, చిత్తరువులను, ప్రాచీనవస్తువులను, దంతపుసామానులను ఎముకలను, రాళ్ళను సేకరించియుండిరి. ఈసముదాయాన్ని హైద్రాబాదుప్రభుత్వంవారుకొన్నారని తెలుపుచు రహబరెదక్కన్‌లో ఒక జనాడిట్లు వ్రాసినారు.

"పీరివద్ద కొన్ని వస్తువులను ఉస్మానియా విశ్వవిద్యాలయానికిని నిజామియా అబ్జర్వేటరీకిని, పురాతత్వశాఖకును పంచిపెట్టనున్నారు చనిపోయిన హకీముగారు జాతీయప్రేమకలవారును ఇస్లామీహృదయం కలవారుగానుండెను. లేని అమూల్యమైన సంచయాన్ని విదేశీవారు అమూల్యధనమిత్తుమన్నను ఇయ్యకపోయిరి. ఇప్పుడు మనప్రభుత్వమువారు వీరిసంచయాన్ని కొన్నందున వారు పరిశీలనచేయించి అందేమేమి అపూర్వవిషయాలున్నవో దేశీయులకు తెలియజేయుదురుగాక"

జీరా గురుకులం

సికింద్రాబాదు జీరాలో గురుకులమేర్పాటు చేసినారు. అందు ఉర్దూ, హిందీ, తెనుగు సంస్కృతం, ఇంగ్లీషు ఉచితముగా నేర్పించుచున్నారు భోజనవసతిగృహం ఏర్పాటుకలదు. వివరాలు జీరాగురుకుల కార్యదర్శి, సికింద్రాబాదుకు వ్రాసుకొనవలెను

నిజామియాహొమియోపతిక్ కాలేజి

హైదరాబాదు (దక్కన్) లైసెన్స్ పరీక్షలో ఈ క్రిందివారు కడతేరినట్లుగా ప్రకటించుచున్నారు —

షేకుదావూదుసాబ్ ఖురేషీ, మీర్జామహమ్మదలీ బేగు, మహ్మద్ జాహిరుద్దీన్, హకీం మహమ్మద్ షరీఫు, రాజారాంసింగు, మహ్మద్ ఉమర్ ఖానుల గారలు.

ప్రకటించబడని వ్రాతలు

ఈక్రింది వ్రాతలవిషయములను గూర్చిమాకు చేరియున్న వ్రాతలను ప్రకటించజాలనందుకు విచారపడుచున్నాము.

(౧)ధనలక్ష్మి పూజలోమహాత్ముని పూజ.
(౨)బాల్యవివాహ నిషేధ విజయదశమి పద్యములు(పద్యాలు సరసంతముగాలేవు-
(౩)బాల్యవివాహ నిషేధము వ్రాసినవిషయము అతుకుటలేదు)
(౪)గిర్దావరులు అనగా ఎవరు! (వ్రాసినవారిపూర్తి విలాసమూలేదు పైగా వ్యాసము ఉపయోగకరమైనదిగాదు.
(౫)విశ్వంతూర్యావామను. (ఇవి సాధారణమైపోయినవి ఈదంపతులు ప్రజాహిత సంస్థలకేమిచ్చిరి! అవార్తకావలసియుండెను.
(౬)సుల్తానాబాదు జమీందారు ప్రశంస
(౭)కాళోందాయరూడెం జాగీరు రైతుల మైత్రి (ఇంకా మంచిసాక్ష్యము కావలెను)
(౮)చిన్నతనముననే ఆత్మహత్య (ఇట్టిహత్యలెన్నియో జరుగుచుండును. విశేషమేమి!
(౯)సికింద్రాబాదు నానియగు ఒకరిసహాయకులు మృతునికిఖండన మహోత్సవము (దీనిలో ప్రజలు ఆపేక్షించు విషయమేదీలేదు-)

నెహ్రూగారి అరెస్టు సూచించిన దుశ్శకునము

పండిత జవహర్లాలు గారు అరెస్టునకుముందు ఒకచోట ఉపన్యసించుచు తాను త్వరలో అరెస్టు కాగలమని చెప్పుచుండగా, పల్లిపల్లి యొకటి అరచసాగెను, ఇది జవహర్లాలు గారు త్వరలో అరెస్టు కాగలరనుటకు నిదర్శనముగ సులుతలచిరి. ఆదేశకారము నెహ్రూ గారు అలహాబాదుకు తిరిగిపోవునప్పుడు అరెస్టు చేయబడిరి

ఉస్మానియా విద్యాపీఠ హిందూ విద్యార్థులు

హైదరాబాదు(దక్కన్), ౼

గతవారం ఉస్మానియా విద్యాపీఠవిద్యార్థులీ విధమైన పత్రికాప్రకటన కావించియున్నారు — "గతసంవత్సరము ఉస్మానియా విద్యాపీఠవిద్యార్థులు తమకిష్టములనుగురించి ఆందోళనపడియుండిరి. తుదకు ప్రభుత్వమువారుకూడా హిందూ విద్యార్థులకష్టసుఖలను విచారింతుమని ప్రకటించిరి. రాజాబహద్దరు వేంకట రామారెడ్డిగారును యం నరసింగరావుగారును రావాడ సత్యనారాయణగారును మమ్ములను పారశాలలో చేరుటకై ఆదేశించిరి. యూనిఫారం వేషములగురించిన్ని, నీతిశాస్త్రపఠనమును (అఖ్లాఖియాత్)గురించిన్ని, మాతృభాషనుగురించిన్ని వివాద పరిష్కారము చేయింతుమని మాటయిచ్చిరి. పొడువు కోటును తొడుగుకొనుటకు మా మనస్సు ఒప్పకుండెను మాకు ఓపన్ కాలర్ కోటు తొడుగుకొనుటకు స్వతంత్రతఉండవలెనని కోరితిమి. నీతిశాస్త్రము దానిని వెంటనే రద్దుచేయవలెననికోరితిమి. మా ముసల్మాను భాయీల కిట్లో అట్లే మాకున్నూ మా మాతృభాషలో మా మతమును బోధింపవలెననికోరితిమి. ఇతరవిద్యా పీఠాలలో మాతృభాషలకుస్థానము ౼గాఇచ్చినారు విద్యాకాలము నే మేము మా మాతృభాషలవృద్ధి చేసికొన ౼యుండును. పైనగురుపెద్దలు ప్రొ౼సైన్ ఖాన్సలర్ గారితోసంప్రదించి నిర్ణయించినదేమనగా — మేము కోటువేసుకోవచ్చును కాని రంగుమాత్రము నీలవర్ణముకోట్లు గానే యుండవలెనని చెప్పిరి మరియు నీతిశాస్త్రాన్ని తీసివేసి మా మతబోధగున్న మాతృభాషాబోధనమున్ను ఏర్పాట్లు అన్నితర గతులలోనుచే యునుమని వాగ్దత్తముచేసిరి ౼ వందేమాతరం సమస్య మాత్రం వాతావరణంలో మార్పుకలిగినప్పుడు ౼ ౼ పట్టించుకొనమని చెప్పిరి.

మేము నైనిర్ణయానుసారం ౼ ౼ కాత్కాలికంగా అపివేసితిమి. మేము ౼ ౼ లో చేరిపోయితిమి. మాఅందరితోను హర్తాలు చేసినందులకు క్షమాపణపత్రాలు వ్రాయించుకొని వాటినికూడా అంగీకరించితిమి. కొన్ని ముస్లిం విద్యార్థుల రాజ్యాంగ ౼ ౼ లప్రకటనలలో హర్తాలుచేసిన "వందే" అనే ౼ ప్రభుత్వమువారు అపివేసినందులకున్నూ హర్తాలుచేసినను ఎవ్వరున్నూ ఏమిన్నీ మందలించకపోయిరి. ఇట్లున్నను మాయొక్క దయాన్తర్నములు ౼

పనఉపాధ్యాయులు ౼ ౼ లేనికాలంలో ౼ ౼ భించి చెప్పిరి ౼ ౼

కొంతకాలం ౼ ౼ వేసే ౼ ౼ వేదపఠనం ౼ ౼ ౼ మున్ను, ౼ ౼ వైద్యగారున్ను, యం నరసింగరావుగారున్ను, ప్రొఫెసరు ౼ ౼ ఆజం ప్రెన్సిపల్ గారున్ను, ప్రొఫెసర్ ౼ రావుగారున్ను ఉండిరి ఇతరులుకూడా ఉండిరని తెలిసెను. అందుఅందరును ఏకగ్రీవముగా ౼ దుసంవత్సరమునుండి వైదికమతగ్రంథాలను ౼ మాతృభాషలలో నేర్పించె ఏర్పాటుచేయుదుము ౼

౼ మురావిరి. ఈ ౼ లో విద్యాశాఖడైరెక్టరు ౼ ౼ ౼ శాస్త్ర ౼ ౼ ౼ మేము ౼ ౼ ౼ ౼ దనిర్బంధానికిన్ని దానిచేస్పుడే ౼ ౼ ౼ ౼ మా మాతృభాషలలో మా మతవిద్య ౼ నేర్పుటకు ౼

౼ ౼ మాని ౼ ౼

ముందు హిందూబాలురకు మిడిల్ తరగతిలో సనాతనధర్మముకారి మాతృభాషలలో బోధించుచుండిరి. ఆతరువాత దానినెత్తివేసి మాపుతాని ౼ ౼ "అఖ్లాఖియాత్" అను నీతిపాఠములు ప్రారంభించిరి. ఇట్టి తగనివిధానమును మేము సహించజాలము.

ఏ పెక్కమనుష్యులైతే మాకు వాగ్దత్తముచేసి మధ్యవర్తులుగా ఏర్పడినారో వారంతా తమ వాగ్దానాల ౼ చుకొందురా లేదా? మేము వేచి బహుకాలమైపోయెను — ఇంకెంతకాలమిట్లు వేచియుండవలెను?"

నిజామాబాదు జిల్లాలో గ్రామోద్ధరణము

నిజామాబాదుజిల్లా గ్రామోద్ధరణ కార్యముల వల్ల ఇంతవరకు సాధించబడిన కొన్ని మేళ్ళు గమనించదగియున్నవి. ఈ జిల్లాలో మొత్తముమీద గ్రామాలలో ... గ్రామాలయందు ... ఖుష్కులతో రోడ్డు వేయించబడినవి. ... గ్రామాలలో ... ఖుష్కులతో బావులు త్రవ్వించబడినవి. ప్రతిగ్రామమునకు పలుమారు వారమునకొకసారి సంతలకు ప్రత్యేకమైన ఏర్పాట్లుచేసి గ్రామాల్లోమురికిలేకుండ చేయబడినది. గ్రామజనులకు పారిశుద్ధ్య విషయాలు నేర్పబడుచున్నవి. గ్రామాల్లోనుతేరియా ... ములు వృద్ధిగలపొందలు పూడ్చబడినవి. ... యాంతయు గ్రామాల బలుపలపొందలలో ... ద్ధిచేయబడుచున్నవి. ప్రతిగ్రామంలో వీధుల కిరువైపుల మురికినీరుపోవుటకు కాల్వలు చేయబడినవి. ఇందుచే గ్రామజనుల ఆరోగ్యంబాగున్నది. ప్రతిగ్రామంలో ఆటలు, క్రీడారంగములు ఏర్పాటుచేయబడినవి, ... గ్రామాలలో చావిడీలు కట్టించబడినవి.

పాపపురాత్రి

సమయము అర్ధరాత్రి [illegible] రుపుంతో వర్షముకురియుచుండెను. నేనుమాత్రము నాగదిలో తలుపులుబిగించుకొని పరీక్షాపుస్తకములతిరగవేయుచుంటిని ఇంతలో బైటనుంచి స్త్రీకంఠస్వరము వినిపించెను. నాపుస్తకములనావలబెట్టిద్వారముకడకు వెళ్లితలుపుతీయునంతలో తలుపుతెరచుకొనినొకసుందరీమణి లోపలప్రవేశించుటచూచినిశ్చేష్టుడనై నోటమాటరాక శిలావిగ్రహమువలెనిలబడిపోయితిని ఆస్త్రీమూర్తిఆపాదమస్తకము తడిసిముద్దయివర్షభారముచే సడలి శిరములనంటుకొని శిరోజములనుండి నీటిబిందువులు జారుచుండెను. అశ్చర్యభయములతో నామెనుచూడ [illegible] ఆమె తన్ను తాను మరచిపోయినట్లు [illegible] దేహమంతయు వణకుచుండెను

... .

ఇటుకొన్ని నిమసములు మానముద్రాంకితులమైయుంటిమి

కొంతవడికినన్ను ద్వారముబంధించుమనిచెప్పెను. ఆవాక్యములు ప్రార్థనాపూర్వకశాసనముగాధ్వనించుచుండెను. ఎందుకని ప్రశ్నించితిని గాని అధికారమునెదుట భృత్యునివలె నోరురాకయుండెను కానియంత్రమువలె ఆజ్ఞాపాలనముచేసితిని నాలోనానసము లేకయున్నట్లుండెను ఆయాసముసహింపలేక చుచుండెను. నేను మరలనాస్థానమున కూర్చుంటిని. మాయిరువురిమధ్యకేవలమొక అంధకారముమాత్రమే మిగిలియుండెను- అనిబిడాంధకారములో నాదృష్టులుకేంద్రముల నాక్రమింపసాగుచుండెను. అనిశ్చబ్దతనుకలవుఅనుమాన్యము [illegible]

నేను. .ఎవ్వరికి?

ఆమె (వ్రేలుబైటచూపుచు) అటు

నేను. ... ఇంతచీకటిలోనా?

ఆమె... .అవును!

ఘృణితులకు దివారాత్రిభేదములుకనపింపవు- గాని పిల్లపుడును రాత్రియందుదివమును దివమందు రాత్రియును పరస్పరవిక్షతసంబంధం ముకొనుచు లేయుండును- నేను వెళ్లునది రాత్రియాపగలా?

నేను ... (మందస్వరముతో) యీ గాఢతమసముల్లో వెళ్ళవద్దు.

ఆమె. ...ఏమి! మీరుగూడా.

ఆమెనిలిచికన్నులెఱ్ఱజేసినన్ను పరికించుచుండెను, ఆవాడిచూపులకు నేనుభయపడి గజగజలాడుచుంటిని. ఆమెమరల తనదారిని నడువసాగెను నేను నాధృతహృదయమును కొంతసమాధానపరచుకొని నిలువుమంటిని.

సోదరీ! నీపేరు! ఎందుకువచ్చితివి! దయచేసి చెప్పుమంటిని.

ఆమె—నేనుచెప్పిన ఏమిచేయుదువు నీవు గూడాపురుషుడవేగదా! నేనిప్పుడే వెళ్ళవలసియున్నది అనినడువసాగెను.

నేను—పురుషజాతిపై ఇంతఅవిశ్వాసమా! విషయము చెప్పనిచో వెళ్ళనియ్యనని వరోధించితిని

ఆమె—నీవుగూడా నారూపముగ్ధుడవైతివా, లేక నాదుఃఖచరిత్ర వినవలెనని యాపడుచుంటివా! నిజంచెప్పుమనెను.

నేను—సోదరీ! నీచరిత్ర వినదలచుచున్నాను.

ఆమె—అట్లయినవినుము తనచరిత్రనిట్లుచెప్పసాగెను-

నేను నాతలిదండ్రులకు ఏకైకగారాబుకూతురను- నాతల్లిబాలసుందరిముద్దుమోముగాంచి స్వర్గానందమనుభవించుచుండెడిది- నాయుధనిక నా కన్నను ననుష్ణ గా రా ము తో పెంచి తోడిపిల్లలతో చనువుసంధ్యల శ్రద్ధగా నేర్పించుచుండగిరి దురదృష్టవశమున తలిదండ్రులిద్దరును నాకుపన్నెండవయేట నే ఒకే [illegible] నన్నువిడచి స్వర్గమలంకరించిరి అప్పటినుంచి నేను నా మేనమామ గారి ఇంటియొద్దనే పెరిగితిని కాని వారుగూడా ధనవంతులు కాకపోవుటచే నన్నొక జమీందారునింట నౌకరుగా కలియ పంపియుండెను అప్పటినుంచి నేనాజమీందారునింటలో నౌకరుగానియమింపబడితిని

ఇంతలో ప్రకోయ జంఝామారుతము వీచిద్వారముపైబలముగా కొట్టబడెను. నేనుమరలలేచి ద్వారమునుకట్టివేసి [illegible] కూర్చుంటిని ఆమె మరల చెప్పసాగెను

నేను [illegible] [illegible] ఇంటికొంతభాగమునకు [illegible] చుట్టు [illegible] అన్నియు చేయుచుండెను. [illegible] పనులన్నియు [illegible] చేయుచుంటిని [illegible] అందురామాయణగాథలు [illegible] గానించుచుండును నాయజమానురాలు రామాయణము వినుటయందెంతభక్తిగలదో నేను [illegible] యందంతశక్తిగలిగియుండెడిది నాస్వామిని

సహజదయాళువు శీలవతి నేనుఆమెను [illegible] బాలికను నాజీవితమొక స్వర్గమువలెనుండె [illegible] నాకొక ప్రత్యేకసుందరమగుగది [illegible] అవసరమగుపుస్తకములు విరామముకోరకినప్పుడే కాంతముగా గదిలో పరుండి గ్రంథకాలక్షేపము చేయుచుండెడిదానను, ఇట్లు నాజీవితము మూడుసంవత్సరములు సుఖస్వప్నములవలె గడచెను

ఒకరోజు మధ్యాహ్నము నాగదిలో ఏదియో కుట్టుపనిచేయుచుంటిని అకస్మికముగా యజమానునిపెద్దకొడుకు నాగదిలోప్రవేశించెను నేను భయముతోలేచి ఆయనను కూర్చుండవేడితినిగాని కూర్చొనక "సుందరి! లీలా! చూడు నేనొక క్రొత్త సుందరవస్తువును తెచ్చితినని తనయొద్దనున్న చేతిబరిణెనుండి బంగారువుంగరముతీసి చూపించి నాకివ్వవచ్చెను, వలదని నేను నిరాకరించితిని కాని మదను డాయుంగరపుబరిణెను నాయొద్దనే విడిచివెళ్ళెను, అతడువెళ్లినపిదప మహానందముతో ఆయుంగరముతీసిధరించి ఆసౌందర్యమునకు నాలో నేను మురిసిపోయితిని ఇంతలో హృదయమందేదో కలవరించినట్లయ్యెను. లజ్జాభయము లావరింప వెంటనేమరల నాయుంగరము నతీసిపెట్టెలోనుంచి దాచితిని. కాని యీయుంగరము నాభవితవ్యమునకు నాందియైపోయెను.

ఇక నామె కంఠస్వరము గోడపైనెయ్యుచు కొరగిలబడెను

సమయము ౨ గంటలుకావచ్చెను కొంతవడికి ఆమె దుఃఖము నుపశమించుకొని మరలనిట్లు చెప్పసాగెను

ఆరోజునుంచి మదనుడు నన్ను ప్రేమింపసాగెను అతను తెచ్చు నూతనవస్తువులకు మురిసిపోవుచుండెడిదానను కాని ఇది మోహకారణము నిభావించి నావిధేయసపర్యలకు బహూకృతులుగా తలంచుచుంటిని.

యజమానురా[illegible]

[illegible]

దాపురించుయ్యెను

ఒకరోజునా యజమానురాలు [illegible] "[illegible] చెప్పుమని యడిగెను కాని [illegible] తెలియక ఏమియని ప్రశ్నించితిని అంతనామె మహా క్రోధముతో [illegible] [illegible] చుపిశాచా పురుషుడని గద్దించియడిగెను. అప్పటికి నాకేమియు బోధపడక ఎవరు- దేనిని- ఏమిటి అనినుడివితిని. అంతటామె దయ [illegible] హాసముతో నీయీగర్భమునకు కారణమెవరో చెప్పుమనెను అమెయీమాటలు యనినంతనే నా పాదమస్తకము [illegible] ప్రపంచమంతయు గిర్రున తిరుగుచున్నట్లుతోచెను నిట్టనిలువున నేలమీదపడిపోతిని కొంతసేపటికి తెప్పరిల్లి కన్నులు విప్పితిని యజమానురాలచ్చట కనుపించలేదు కాని ఆ మాట స్వప్నమువలె హృదయమునకలతపెట్టెను. నాగర్భమున నొకశిశువు అనుమాట ప్రపంచమంతయు బలుకుచున్నట్లు వినవచ్చెను సమస్త వస్తుజాలము నాగర్భశిశువు వలెనే కనుపించసాగెను హృదయము మంధకార బంధురమాయెను కులపర్వతములు ఘూర్ణిలుచున్నట్లు దోచెను సముద్రములు పొంగి నన్ను ముంచుకొనుచున్నట్లు కనుపించెను ఎంత మోసమునకు గురియైతినని నేను దూషించుకొనసాగితిని మోసమునకు కారణుడైన మదనుని గర్భ[illegible] మొదలిడితిని ఆరోజు నాగదికి మదనుడు రాకున్నగో యీవిపత్తు పాపగియుండెడిదికాదుగదా యనిపలవించితిని- పశ్చాత్తాపపడితిని ఆమెగారికీవిషయమంతయు విన్నవించి క్షమింపప్రార్థింపదలచితిని గాని ఆనాటిమదనుని రూపబింబము కట్టెదుట గిరగిరించి మరల నాప్రయత్నములనువిరమింపజేసెను. అతను నన్ను పూర్ణముగా ప్రేమించెను, నేనులేక అతనిజీవితము వృథాయను మాటలు మరలధ్వనించెను నాప్రయత్నమును పూర్ణముగా మానితిని

రెండవరోజు నాతోడిసహచరులు నన్నుజూచి పరిహసింపసాగిరి యజమానురాలు తొల్లిటివలె నన్నేమియు పలుకరించలేదు ఇదినాకుచాలా అసహ్యకరముగా దోచెను. నా కారోజంతయు

అనువాదకులు

మామునూరు నాగభూషణరావు

ఒకరోజురాత్రి మదనుడు నాగదిప్రవేశించి నన్ను తనకోరికలుతీర్చుకొన బలవంతపెట్టెను

నేను యజమానురాలితో చెప్పెదననినంతనే నన్నువదలి వెళ్లిపోయెను. అంత కొన్నాళ్లవరకు నాగదివద్దకురాక విముఖుడుగా కనపడసాగెను ఇట్లొక నెలరోజులు గడచెను

ఒకరోజునా యజమానుడు భార్యతో బంధుగృహమునకువెళ్లియుండెను నేనొంటరిగా నుండుట కటస్థించినది ఆరాత్రి నేనునాగదిలోపరుండు ప్రయత్నములో నుండగా మరల మదనుడకస్మాత్తుగాలోపల ప్రవేశించెను భయభ్రాంతిచే నేను నిశ్చేష్టురాలనై అటునిటుపరుగెత్తుప్రయత్నములోనుండగా లోపలతలుపుగడియవేసినన్నుపట్టుకొని ప్రక్కపై కూర్చుండెను కఠినముగా నన్నుకౌగిలించుకొనెను నేను నిస్సహాయురాలనై అకల్పితమో హపంజరములో బంధింపబడితిని ఆడేనాప్రథమ

పాపపురాత్రి- ఇటుల ఒకటి రెండురోజులు ఆ నేను సామ్రాజ్యరంగభూమియందు నేను ప్రధానపాత్రను నిర్వహించితిని ప్రథమరాత్రిగల భయము క్రమముగా సన్నగిల్లజొచ్చెను మదనుడు నాకరంబున్నుచేసి "లీలా! నీవులేక నా జీవితము వ్యర్థము నిన్ను నాహృదయముతో ప్రేమించుచున్నాను" అనినమాటలు అనుక్షణముగా వీనుల ప్రతిధ్వనించుచున్నవి నేనా వాక్యములు, [illegible] ఆవిర్భావము, ఆమెసవంపు [illegible] నిలచితిని గాని అవిఘోర మోసములుగా పరిణమించెను

(ఆమెమరల కొంతవడి నిశ్శబ్దయై ఇట్లనెను, సోదరా! నేను [illegible]

(అని లేచి [illegible]

నేనువిస్మయము [illegible] చెప్పవలసినది [illegible] చెప్పసాగెను


[illegible] ప్రేమను [illegible] పుట తెలుసుకొనలేకపోయిని పుష్పములు వికసించినవని భ్రమసితిని గాని సుందరముగా నొక మొగ్గ [illegible]

క్రోదనముతో సరిపోయెను అన్నపానీయములు విషతుల్యములైపోయెను

అంత సంధ్యాసమయమయ్యెను యజమానురాలు నాగదిప్రవేశించెను నాకప్పు మన్నింపుమని పాదములంటి వేడుకొంటిని అదృష్టము వ్యతిరేకమైనది.

నన్నుకులటా! పాపిణీ! నీమొగముచూడరాదు ఎచ్చటనైనా వెళ్ళిబ్రతుకుమని నాకొక [illegible] అయి దురూపాయిలనిచ్చి బైటికిగెంటివేసెను నేనచ్చటనే దుఃఖించుచూ కొంతసేపు నిలువబడితిని, ప్రకృతియంత యీనన్ను జాలిగామందలించిపోవుచున్నట్లు భూతిజాపెను. నాదుఃఖమునకు చుట్టుప్రక్కల నున్నపిట్టలు విలపింపసాగెను. వృక్షములన్నియు తమశాఖలయొక్క మర్మరధ్వనులతో ఏలరుదెడ్దదని ఆడుగజొచ్చినవి కాని నిర్దయమానవలోకమునన్నుకన్నెత్తియైనా మాడలేదు రోదనమువల్ల సముద్రముపొంగి కనుంగొనాట ధారలుగాప్రవహింప హృదయపరితాపభారము వెలిద్రోసుకొనుచు నాప్రేమాస్పదుడైన మదనునిదివ్యదర్శనము చెయు సంకల్పముకలిగెను వెంటనే యజమానురాలి [illegible] మెల్లి [illegible] గదియొద్దకు వెళ్ళిపిలచితిని అతను లోపలినుండి బైటికివచ్చినన్నెవరని ప్రశ్నించెను నేను లీలనని పలికినంతనే [illegible] ఎవరు నీవు! ఎందుకువచ్చితివి! [illegible] మరల తలుపువేసుకొనెను అంత [illegible] రాత్రి [illegible] నాజీవితము [illegible] బైటకు [illegible] యీపరిస్థితిలో [illegible] గర్భము [illegible] స్త్రీ [illegible] [illegible] కొని యిటునచ్చుయుంటిని [illegible]

అంతలేని [illegible] ఆయమ పలచితిని గాని [illegible] గాడనిద్రలో కాన్పు (విశ్వమిత్ర [illegible])





సంవత్సరము చందా
[illegible]
[illegible]
[illegible]
బ్రిటిషిండియాకు
సం॥ చందా
[illegible]
పాతపత్రికలకు
వెల ప్రత్యేకము.

గోలకొండ పత్రిక

Golkonda Patrika

The only Popular Paper That reaches The masses In the Dominions

Best Medium for Advertisement

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

Volume 15 Hyderabad-Dn. Monday 11 November 1940 Number 52

నిరశనదీక్షా ప్రయత్న త్యాగము

గాంధిమహాత్ముని ప్రకటన

వర్ధా నవంబరు 2

"వ్యష్టి సత్యాగ్రహమును కొనసాగించుటకు నిశ్చయించుటచే నేను వెంటనే నిరశనదీక్షను ప్రారంభించవలసిన అవసరము తొలగిపోయినది" అని గాంధి మహాత్ముడు నేడొక ప్రకటనలో తెలుపుచున్నాడు

తానిప్పుడు వెంటనే నిరాహారదీక్షను పూనవలసిన అవసరము తొలగిపోవుటనుగురించి మహాత్ముడిట్లు నేటి రాత్రి సేవాగ్రామములో తన ఆశ్రమములో విలేఖరులతో చెప్పినారు.

మిత్రులతంతి విజ్ఞప్తులు

ఇటువంటివిషమసమయములో నేను నిరాహారదీక్షనుపూనుట యెంతమాత్రము మంచిపద్ధతి కాదనియు. నేనుజీవించియున్నచో దేశానికి అత్యధికమైన లాభమును కలిగించగలుగుదుననియు నాయందు అవ్యాజప్రేమగల మిత్రులు చాలమంది నాకుతంతిసందేశాలను పంపుచున్నారు. ఈవార్ధక్యదశలో నేనునిరాహారదీక్షను పూనినచో నాఆరోగ్యము పూర్తిగా చెడిపోవుననియు. నాకుమరణముకూడ కలుగవచ్చుననియు వీరందరును చాలభయపడుచున్నారు.

విమర్శకుల తంతివిజ్ఞప్తులు

రాజకీయములలో నిరాహారదీక్ష యెంతమాత్రము పనికిరాదనియు. దీనివల్ల, దేశీయులలో గొప్పఆందోళనము కలుగుననియు, స్వరాజ్యము వస్తే దొరతనమువారిని ప్రతిఘటించుచున్న జాతీయపక్షమునకు బలమే చాల తగ్గిపోవుననియు కొద్దిమంది విమర్శకులుకూడ నాకుతంతిసందేశము లను పంపినారు వీరికందరికిని నేను కృతజ్ఞతను తెలుపుచున్నాను.

కార్యసంఘమువారితో ఆలోచనలు

దీనినిగురించి భారతకాంగ్రెసు కార్యసంఘ సభకువచ్చిన వారందరితోను పోయిన రెండురోజులలోను నేను దీర్ఘాలోచనలను జరిపినాను వ్యష్టిసత్యాగ్రహమును కొనసాగించుటకే కార్యసంఘమువారు నిశ్చయించినందున ప్రస్తుతము నేను నిరాహారదీక్షను పూనవలసిన అవసరము తొలగిపోయినది,

కొందరు నాకుఆ తేకవిషయములుగా బోధించినను. నిరాహారదీక్షయొక్క మహత్త్వ విషయములో నామనస్సులో యేర్పడిన గట్టినమ్మకము ఇప్పటికిని సుస్థిరముగా నున్నది. రాజకీయ, సాంఘిక, నైతిక, మత, ఆర్థికాది విషయములన్నియును నిరాహారదీక్షసంగతమే గాని యెంతమాత్రము అసంగతముకాదు. ఇదికేవలముమూఢ[illegible] సాధనమనియు, ప్రవీణులుతప్ప యితరులెవరును దీనిని ప్రయోగించుటకు అర్హులుకారనియు కూడ నేనిస్పష్టముగాచెప్పుచున్నాను. [illegible] నము చేయుట [illegible] అందరుఅర్హులు గారని [illegible] వచ్చును, నిరాహారదీక్షనుపూనుటకు అందరును అర్హులుకారని ప్రత్యేకముగా చెప్పనవసరమేలేదు

నిరశనదీక్షకర్త

శాసనోల్లంఘనముచేయుటకు వుండవలసిన అర్హతలకంటే చాలఅధికమైన అర్హతలుకలవారు మాత్రమే నిరాహారదీక్షను పూనుటకు యోగ్యులు. నిరాహారదీక్షను పూనుటకు కావలసినఅర్హతలన్నియు నాకువున్నవని గట్టినమ్మకము నాకున్నది. ఈవిషయములో నాకు పెక్కేండ్లనుంచి చాల అనుభవమున్నది. కరుణామయుడైన భగవంతుడు నిరాహారదీక్షనుపూనుటకు నాకుఆనేకసార్లు ఆవకాశములను కలిగించెను. 1920 లో, 1933 లోనో నేనుమొదటిసారి నిరాహారదీక్షను పూనితిని.

ప్రతిమనుష్యుని హృదయములోను వుండుభగవంతుని ప్రేరణఅయిననేగాని నిరాహారదీక్షను పూనవీలులేదు ఈభగవత్ప్రేరణను అంతరాత్మప్రబోధమని కొందరందురు.మనస్సాక్షిప్రోత్సాహమని కొందరందురు. [illegible] అనికొందరందురు దీనికనేక పేరులు పెట్టినను ఇది భగవంతుని ప్రేరణయే గాని మరేదియు కాదు. మరల నిరాహారదీక్షను ప్రారంభించవలెనని ప్రేరణ నాకు కలుగుటవల్లనే నేనుమరల నిరాహారదీక్షను ప్రారంభించవలసినదని కనబడుచున్నట్లు నేనిదివరకే ప్రకటించినాను

దుర్బలశరీరము

భగవంతునిప్రేరణ ఆయినను, భౌతికశరీరము చాలదుర్బలమైనదగుటచే నిరశనదీక్షవల్ల కలిగే నష్టాలనుభరించుటకిది యెంతమాత్రముఅంగీకరించదు. భగవత్ప్రేరణ ప్రకారము నడచుకొనుటకు నాశివాత్మ సిద్ధముగానేవున్నది. కాని నాభౌతికదేహము యెంతమాత్రము అంగీకరించుట లేదు నిరశనదీక్షను పూనినవారు మంచినీళ్ళను మిక్కిలి విస్తారముగా త్రాగుచుండవలెను గాని ఆస్థితిలోఅవి జీర్ణమగుచుండవు. అందువల్ల కావలసినన్ని నీళ్ళను త్రాగుటకు వీలుండదు. అట్లు త్రాగకపోవుటవల్ల ముఖ్యముగాప్రారంభదశలో భరించవలవి గాని బాధలుకలుగును.

ఈబాధలననుభవించుటకు భౌతికశరీరము ఎంతమాత్రము అంగీకరించదు గాని భగవంతునిదివ్యశక్తి అప్రతిహతము. అదివ్యశక్తియందు మరే భౌతికశక్తులుకూడా నిలబడజాలవు. ఆరీతిగా భగవంతుడు తీవ్రతమమైనప్రేరణచేసినచో దానిని ఉల్లంఘించగలవారు భగవంతునిసృష్టిలో ఒక్కరయినాలేరు ఆటువంటితీవ్రప్రబోధమునకు భౌతికశరీరముతక్షణమే లొంగిపోవును. అప్పుడు నేనుఅప్రయత్నముగానే నిరాహారదీక్షను ప్రారంభించినవాడనగుదును. కాని ఆటువంటితీవ్రప్రబోధము నాకింకనుకలుగలేదు. అది కలుగునంతవరకు నేను నిరాహారదీక్షను ప్రారంభించను

మిత్రులకు, విమర్శకులకు విజ్ఞప్తి

అప్రతిహతమైన ఆదివ్యప్రబోధము నాకు కలిగినచో మిత్రులందరును ఎన్నటివలెనే తమఆశీస్సులని తెలిపినను నేను నాప్రయత్నముతో నిరాహారదీక్షను ప్రారంభించవలసివచ్చును. నేను కేవలముఅస్వతంత్రుడను. సర్వ స్వతంత్రుడైన భగవంతుడే నన్నింధముగా నేనునిరశనదీక్షను పూనునట్లుచేయును. కనుక ఆటువంటిపరిస్థితి వచ్చినపుడు నామిత్రులును, విమర్శకులును ఓరిమిపూని [illegible] ఎడవలెను [illegible] దేశములో గొప్ప విపత్తు సంభవించినది. ఈసమయములో నాకునాకై [illegible] చేయుటకు [illegible] నాశరీరము [illegible] చినాను [illegible] చిత్తముతో నేనుచాల సంతోషింతును

హరిజన పత్రికలను నిలిపివేయుట

[illegible] ప్రకటనను నిలిపివేసినాను [illegible] చేయుట నాకిప్పుడెంతమాత్రము యిష్టము లేదు [illegible] దేశములలో చాలఅంకోటిమందికి [illegible] కలిగినది. వారికందరికిని నానమస్కారములు [illegible] తెలియజేయుచు "హరిజన్" పత్రికను నిలిపివేయుటనుగురించి వ్యాసాలతోకూడిన "హరిజన్" పత్రిక ఆఖరుసంచిక [illegible] తేదీలలో వెలువడును

జర్మనుల దాడిభయము

పార్లమెంటులో బ్రిటిషు ప్రధాని ప్రకటన

నవంబరు 5వ తేదిన బ్రిటిషుప్రధాని చర్చిల్ గారు పార్లమెంటుయొక్క "హౌస్ ఆఫ్ కామన్సు" సభలో పోయిన నెలరోజులలో యుద్ధపరిస్థితులనుగురించియు, బ్రిటిషుసైనిక ప్రయత్నములనుగురించియు తెలిపిరి. ముఖ్యముగా బ్రిటనుయొక్క స్థితిఇంతవరకు అసంతృప్తికరముగ గాని, విజయహీనముగ గాని లేదని చెప్పవచ్చునని. పోయినసెప్టెంబరు 8వ తేదినాడు హిట్లరుచేసిన ఉపన్యాసములో బ్రిటిషునగరములను రూపుమాపివేయుదునని ప్రగల్భము పలికియుండెను కాని ఇప్పుడుబ్రిటిషునగరములు స్పష్టముగా దృశ్యమానమైయున్నవనుసంగతిని చర్చిల్ గారు ఇంకనువివరించినారు.

విమానాదాడులచే నష్టము

బ్రిటనుపై జర్మనువిమానదాడులచే పోయిన నెలలో 14000 మంది సామాన్యజనులు మృతులైరి, 20000 మందికి గొప్పగాయములయ్యెను. సైనికులు 3000 మందికంటె ఎక్కువగాలేరు, 300 మందిమాత్రము గాయపడిరి. ఇండ్లుసొత్తుఅధికముగనష్టమైనను. దానివారుకొనుటకు అదంతయుద్ధిమాతే చేయబడియున్నదే యుద్ధసామగ్రికిచాలస్వల్పనష్టముమాత్రమే.

జర్మనులదాడుల బలముతగ్గుట

జర్మనులదాడులబలము తగ్గినట్లుచెప్పి చర్చిలు గారు బ్రిటనులో సెప్టెంబరుమీద వాగముతక్కిరిలికి మృతులైనవారేమి, గాయపడినవారెనేమి సెప్టెంబరులో 6,000 మందియుండ, అక్టోబరులో 3,000 మాత్రమేయుండిరని నిదర్శనముచూపిరి.

పోయిననెలలో చర్చిల్ గారు బ్రిటిషువిమానముఒకటికూల్చబడినచో, అట్టిప్రతిఒక్కదానికి మూడేసిజర్మనువిమానాలనుకూల్చగలమనిచెప్పియుండిరి. అదేప్రకారము జరిగినదని చర్చిల్ గారిప్పుడుచెప్పిరి. ఆంతకుమించియే జరిగినదనుచు చర్చిల్ గారుకూల్చబడిన జర్మనుబాంబరులసంఖ్యచూపగా [illegible] చేసినట్లు ప్రతిఒక్క బ్రిటిషువైమానికుని నష్టమునకు జర్మను వైమానికులు ఆరుమందిమాత్రమేగాక 12 మందినష్టపడినట్లు తేలగలదనిరి

జర్మను యూబోట్లు

ఇటీవల జర్మనుయూబోట్లవల్ల ఉపద్రవములు మరల హెచ్చుచున్నవి. కాని బ్రిటిషు నౌకలసంఖ్యను హెచ్చించుటవల్లను, అమెరికానుండి శ్రీఘ్రగా డిస్ట్రాయరులను పొందుటవల్లనుయుద్ధ ప్రారంభంలోకున్నంతకాకపోయిన ఇప్పుడు బ్రిటనుకున్నది. ముందుసంవత్సరములో ఈ యూబోటుల ఉపద్రవము హెచ్చగలుగు కొనవచ్చుననేమరొక్కసారి అప్పుడు జరుగుచున్నవి ఆహారపదార్థములనుకూడ వృద్ధిచేయుటఆవశ్యకము

జర్మనుల దండయాత్ర

[illegible] కాలమువచ్చుటవల్లను బ్రిటిషువిమానాల విజయములవల్లను, బ్రిటనులో నేను వీక్కవస్థయు ప్రపంచాములలోను ఉండుటవల్లను—జర్మనుసేనలది విదూరత్వము అంతకంతకుతగ్గుచున్నది కానిదీని యుద్ధము తగ్గిపోయినదని తలచరాదు

[illegible] ప్రకటించి నాకు [illegible] సందేశము [illegible] కలిగినదని కృతజ్ఞతను తెలుపుటకు నేనీ ప్రకటనను చేయుటలో [illegible] "హరిజన్" పత్రిక ఆఖరుసంచిక [illegible] తేదీలలో వెలువడును

సింధులో అరాజకస్థితి

ప్రస్తుత ప్రభుత్వపు అసమర్థత

పూర్వపు బొంబాయి హోంమంత్రిగారి తీవ్రవిమర్శ

సింధురాష్ట్రములో అరాజకస్థితినిగూర్చి పూర్వము బొంబాయిరాష్ట్రమునందు కాంగ్రెసుమంత్రివర్గములో హోంమంత్రిగ నుండినట్టి శ్రీ యం మున్షీగారు 'సోషల్ వెల్ఫేర్' అను ఇంగ్లీషువారపత్రికలో నొకవ్యాసమందీ క్రిందివిధముగ వ్రాసినారు:—

సింధురాష్ట్రములో అరాజకపరిస్థితులను తేకుండచేయవలెనని ప్రజలెందరికి విజ్ఞప్తిచేసినంతమాత్రమున సింధుప్రధానిని నేనుఆభినందించలేను. స్పష్టముగా తెలియుచున్న విషయములనుగూర్చివారిఅభిప్రాయమేమిటనునదికాదు కావలసిన విషయము ఇన్నినెలలుగా వారేమిచేయుచుండిరనునదేప్రశ్న. ఇంతనిశ్చితముగాజరుగుచున్న అపరాధములను జరుగకుండప్రభుత్వము చేయజాలనందువల్లప్రాణములను వదలవలసివచ్చుచున్న జనుల కుఅభయమివ్వగలవారెవ్వరు ప్రయోజనమేమి!

మంజిల్గాలత్లులు 1939 అక్టోబరు 1వ తేదినాడు ఆ ప్రాంతమునతో ప్రారంభమయ్యెను. అదిమొదలుకొని 16 నెలలుగా సుక్కూరులో హిందువులప్రాణములు, ఆస్తులు అస్థిరదశలోపడియున్నవి. షికార్పూరు జిల్లాలో హిందువులహత్యలు జరుగుచున్నవనువార్తలే. పరిస్థితులంతకంతకు చెడిపోవుచున్నను మాటను కాదనజాలము. సుక్కూరులోనే గాక సింధురాష్ట్రమంతటకూడ హిందువులను లేకుండచేయుటకుకొందరు భీభత్సములను చేయుటకైనను పట్టుదలతో ముందుగా ఏర్పరచుకొని యున్న ఒక పద్ధతి ప్రకారము యత్నము జరుగుచున్నదను మాటనుకూడ కాదనజాలము

పోలీసులెందుకుఊరకున్నారు!

పరిస్థితులు పూర్తిగా విషమించి నప్పుడే ఈనిర్ధయముగా పట్టుబట్టి ఇట్టికేసులను చేయుట సంభవించినది సింధు రాష్ట్రములో పోలీసు ఇన్స్పెక్టరుజనరలు అను మిస్టర్ హాల్ గారి సామర్థ్యము ప్రశ్నప్రమైనది. వారేమి చేయుచున్నారు ఈ నేరములను లేకుండచేయుటలో వారికి కలుగుచున్న ఆటంకమేమి! వారిఅధికారములోకూడ పోలీసులు తమ విధి నెందువల్ల నెరవేర్చజాలక పోయిరి! ముందుగా పథకములు వేసికొని చేయుచున్న ఈ హైకాదిహత్యలుసాగకుండచేయుటకు శ్రద్ధయున్నచో, పోలీసువారు తప్పక అట్లు చేయగలరని రెండుకారణములు ఆటంకములైయుండవలెను- పోలీసులు పూర్తిగాఅసమర్థులైనఅయియుండవలెను లేదా సక్రమమునకు సంపూర్ణశక్తితో పనిచేయకుండ వారికి అంకుశములైన కల్పించియుండవలెను-

పోలీసు పక్షపాతబుద్ధి

మంజిల్గాలనుగురించిన నివేదికలో జస్టిస్ వెస్టన్ గారు సింధుపోలీసులకు పక్షపాతబుద్ధి యున్నట్లు స్పష్టముగా కనిపించెననివారు-

ఈదుష్టబుద్ధిని పోలీసులనుండి తుడిచివేయుటకు ఏమైననుచేసినారా! చేసియున్నచో, హిందువులింతలెక్క పెట్టినట్లు చంపబడుటఏ లదుకు! దోషిసెవరినిగాని ఎందుకుపట్టుకొనుటలేదు!

విచిత్ర హిందూమంత్రులు

సింధుహిందువుల కిదియంతయు అగమ్యముగానున్నది- రాష్ట్రమంతటను వారు ఆత్మరక్షణకైఏకముకారు- అప్పుడప్పుడు హిందూమంత్రులు మంత్రివర్గమునుండి రాజీనామానీయవలెనని దీనముగాకోరుటతప్ప మరేదియు కొనరారు. హిందూమంత్రులైనను విచిత్రపురుషులుగ నున్నారు_వారలు రాజీనామానీయరు- నిరపరాధులప్రాణములను వారు రక్షింపజాలరు- మంత్రివర్గములోనివారందరికిని సమానబాధ్యత యున్నను, హిందూమంత్రులు లా, అర్థములను స్థాపించుటకై పట్టుదలలేనివారు.

ప్రధానమంత్రియు, వారి తోడిమంత్రులును తమ బాధ్యతనుగురించి విచిత్రాభిప్రాయములు గలవారలగనున్నారు. ప్రతినెలలోను వారలుకండ్లెవుటనే చేయబడుచున్న నేరములు తాము మంచిదనిచెప్పుకొను ఏప్రభుత్వమునకైనను అవమానకరములగును. అయినను మంత్రులు ఏదియు లేనట్లే శాంతముగా కాలము గడుపుచున్నారు. తుదకు ప్రధాని ఒకవిజ్ఞప్తినిచేసి, రెండు ఆభయవచనములను చెప్పుచున్నారు.

ప్రధాని తక్షణ కర్తవ్యము

ఇంతవరకు తానేదిచేయకపోయెనో దానిని. అనగా సింధురాష్ట్రములో ప్రజల ప్రాణాలను ఆస్తులను రక్షించుపనిని సింధు ప్రధాని వెంటనే చేయలేనిచో, వారిఅభయవచనములు వాటిని వ్రాసినకాగితముపాటి విలువలైనను చేయజాలవని వారు గుర్తించుదురుగాక!

శ్రీ అల్లాబక్ష్ మహాశయుగారంటే మర్యాదస్థుడు, జాత్యాభిమాని మొన్న అరాష్ట్రపాలనమునీక్షముగానిరించినారు. తమరాష్ట్రములోప్రజలప్రాణములను, ఆస్తులనురక్షించుట ఏప్రభుత్వమునకైనాగాని మొదటివిధి. ఈవిధిని నెరవేర్చలేనిప్రభుత్వము ఉండనేకూడదు. సింధు రాష్ట్రము యొక్క ఇప్పటిప్రభుత్వమును పరీక్షించగా అదితనవిధము [illegible] నికిరానిదేమైనది.

Printed and Published by, G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Dn, Editor S. Prathapa Reddy B. A B.L.